# ఆలు

## (మగ పాత్ర లేని నాటిక)



**కొత్తపల్లి బంగార రాజు**

**నటాలి**

ప్రచురణలు



'నాటక అభిజ్ఞ',
'నాటక కళారత్న',
'నాటక విద్యాసాగరుడు'
'నాటకరంగ కంప్యూటర్'
'ప్రయోగాత్మక నాటక చక్రవర్తి'

'కళా సేవామణి',
'ప్రపూర్ణ కళానిధి',
'లలితకళా వాచస్పతి'

# Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

**DTAA, DTAD, NSD (ITW), Ct.L.P.(O), Drg. Gr. 1 , B.E. (Mech.),**
**Ct. Homeopathy, M.B.A., PGDAS, Jr.DIF, AMIE.**
**Ct. Introduction to Acting (U.S.A.)**

<u>బిరుదు ప్రదాతలు</u>-

శ్రీకళా కౌముది(గాజువాక), క్రియేటివ్ కామెడీ క్లబ్(విశాఖ), సంగీత మాధురి(గాజువాక), అభిమాన సంఘాలు-నటాలి (బి.హెచ్.పి.వి.),శ్రీనవ్యకళా సమితి (హరిపాలెం,అనకాపల్లి.), అక్షర ఆర్ట్స్(ఏలూరు),శ్రీపైడిమాంబ విజయకళానికేతన్(విజయనగరం),కళారంజని ఆర్ట్స్& శ్రీ ఋషి సేవా సంస్థ (పెదగంట్యాడ)...

<u>పురస్కారములు</u>-

విశాఖ కల్చరల్ అకాడమీ, విశాఖఫైన్ ఆర్ట్స్&కల్చరల్ అకాడమీ, TRR ఛారిటబుల్ట్రస్ట్, కూరెళ్ల గ్రూప్ట్రస్ట్స్, శ్రీప్రభాసాంబ సాహితీపీఠం, A.P. Govt. (10 వేలు నగదు), కళావేదిక, గరిమ సాంస్కృతిక వేదిక(విశాఖ), రుద్రరాజు ఫౌండేషన్(గణపవరం), వేదుల హరి(బొబ్బిలి), ఆంధ్ర సారస్వత సమితి(మచిలీపట్నం)...

<u>సత్కారములు</u>-

<u>విశాఖ</u>: కొ.స.నా.కల్చరల్ అకాడమీ; పి.ఎ.సి.టి.;ఏ.యూ.థియేటర్ ఆర్ట్స్;విశాఖ సాహితి, AVK జూ॥కాలేజి&రంగస్థల కళాకారుల సమాఖ్య(గాజువాక);CWC స్టీల్ప్లాంట్(ఉక్కునగరం).

<u>పెదగంట్యాడ</u>: సాహిత్య సుధ ; A.P.Z.G.S.

<u>పాలకోడేరు</u>: Z.P.H. స్కూలు; జూ॥ కాలేజి; శ్రీగోస్తనీనది తీర్థోత్సవ కమిటి;

<u>భీమవరం</u>: DNR కాలేజి; గురజాడ కళానికేతన్.

ఎ.పి.ప్రేక్షకసటీ,నటనసమాఖ్య&క్షత్రియసేవాసంఘం(విజయవాడ),సాహితీమిత్రులు(బందరు), ప్రగతికళామండలి(సత్తెనపల్లి),తెలుగుసాహితీసమాఖ్య(తాడేపల్లిగూడెం),వల్లవిఆర్ట్స్(ప్రొద్దుటూరు), జాహ్నవి(అనపర్తి),అ.వో.పా.(ఖమ్మం),రమ్యసాహితీసమితి(పెనుగొండ),శ్రీకళాసమితి(బొబ్బిలి), శ్రీకృష్ణదేవరాయలు సాహిత్య, సాంస్కృతిక సేవాసమితి(ఒంగోలు),పొన్నూరు నాటకకళాపరిషత్, గుంటూరుజిల్లా రచయితల సంఘం(చిలకలూరిపేట), అరవింద హైస్కూల్(కుంచనపల్లి), చైతన్య భారతి(గజపతినగరం),ఇండియన్ హైకూక్లబ్(అనకాపల్లి),అభినయ థియేటర్ట్రస్ట్ (హైదరాబాదు).

<u>కవిసత్కారాలు</u>- కృష్ణాజిల్లా రచయితలసంఘం(విజయవాడ);అమర్ఆర్ట్ ఎకాడమీ(భీమవరం), విశాఖ సాహితి; సృజన..విశాఖ .....



# ఆలు

**(మగ పాత్ర లేని నాటిక)**

**(మహిళా మండలి**

**ఇందులో మరో నాటిక-**

## కన్నె కన్న కలలు

**(బాలికల నాటిక)**



**"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"**

## Er. కొత్తపల్లి బంగార రాజు

**( రారాజు )**




## నటాలి

**(Experimental Theatre Centre)**

**ప్రచురణలు**

---------------- Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు ) రచనలు -------------

39 టీ.వీ. & స్క్రీన్ యాక్టింగ్ (T.V. & SCREEN ACTING)

69 ఫిల్మ్ యాక్టింగ్ (FILM ACTING)

*40* నటనా శిల్పం (TheTechnique of Acting)

* నటనకు నాంది (శ్వాస సాధన, స్వర సాధన, శారీరక సాధన, పాత్ర సృష్టి ... )

* నట *శిక్షణాలయం* (ఆంగిక,సాత్విక,వాచిక,ఆహార్యాభినయాలు,దుస్తులు,సెట్టింగ్,లైటింగ్)

* నటనలో ఉత్తమ శిక్షణ (కాబోయే నటీనటుల కోసం...)

* ఆధునిక తెలుగు నాటక రంగం- ప్రయోగాలు

(ప్రయోగాత్మక నాటకరంగం,మూకాభినయ నాటకరంగం,ముఖవాడ నాటకరంగం,వీధి నాటకరంగం)

23 *పాత్ర ధారణ* * *బెస్ట్ సెట్* (డ్రామా, టీ.వీ., సినిమా)

* *సంభాషణలు* * *నట శిక్షణ* - *సద్యోనటన*

21 *బాల నట శిక్షణ* 22 *రంగ శిల్పము*

24 *మన నాటక రంగం* (ఆదర్శమూర్తులు) (ప్రసంగములు)

26,27,28 '*మానవుడే నా సందేశం*'ఆకాశవాణి ప్రసంగాలు(సంగ్రహజీవితచరిత్రలు)-3భాగాలు

29 నటుడు ("*నటుడి కదలికలు*") (*ఉత్తమ నటుడు* కావాలంటే...)

30 నటన ("*నటుడి చర్యలు*") (*ఉత్తమ నటన* కోసం...)

31 దర్శకుడు ("*నటుడు-పాత్ర*") (*ఉత్తమ దర్శకుడు* కావాలంటే...)

32 దర్శకత్వం ("*నటుడు-స్వరము*") (*ఉత్తమ దర్శకత్వం* కోసం...)

33 నాటక ప్రతి (*నాటకం-పాత్రలు*) (*ఉత్తమ నాటక రచన* కోసం...)

25 *నాటక రచయిత* (నాటక రచయిత కావటం ఎలా?)

* *ఆదర్శమూర్తులు* -1 & -2 కవిశేఖరులు (20-నాటక కర్తల సంగ్రహ జీవిత చరిత్రలు)

*ఆదర్శమూర్తులు* -3 రంగరత్నాలు & -4 నటశేఖరులు (20 సంగ్రహ జీవిత చరిత్రలు)

*48* పాశ్చాత్యనాటక కర్తలు (జీవిత రేఖాచిత్రణలు) (నోబుల్ బహుమతి గ్రహీతలతో...)

67 పాశ్చాత్యనాటక ప్రముఖులు (జీవిత రేఖాచిత్రణలు) (నోబుల్ బహుమతి గ్రహీతలతో...)

54 నాటక శైలి (రియలిజం,నేచురలిజం,సింబాలిజం,సర్రిలిజం,ఎక్స్‌ప్రెషనిజం,అబ్సర్డిజం..)

* *రంగస్థల రహస్యాలు* (Special Visual and Sound Effects)

55 దీపన శిల్పం (*ఉత్తమ దీపనం* కోసం...) (TECHNIQUE OF LIGHTING)

70 దుస్తుల పరికల్పన (COSTUME DESIGN) 71. మేకప్ (MAKEUP)

61 వ్యక్తిగత నటశిక్షణ; 66. సంస్కృత నాటక కర్తలు; 101) సంగీత స్వర కర్తలు

65 నాటకం-దృశ్యం (నిర్మాణము) 68. నాటకం-నటన (జీవితరంగం-నాటకరంగ)

62 రంగ సామగ్రి 63. రంగస్థల కళ

73 దర్శకుడు - చిత్రీకరణ ('ఉత్తమ దర్శకత్వం' కోసం...) (PICTURIZATION)

74 దర్శకుడు-పాత్రచిత్రణ (DIRECTOR-CHARACTERIZATION)

75) 4 అభినయములు & 100) 9 రసములు (నాట్యశాస్త్రం)

99) స్క్రీన్ ప్లే-రూప నిర్మాణము (SCREENPLAY-ANATOMY)

00) ప్రొడక్షన్‌లో దర్శకుడు & 00) కథా వికాసం (STORY DEVELOPMENT)

00) పాత్ర వికాసం (CHARACTER DEVELOPMENT) 00) ఉత్తమ విద్యార్థి

* నట పదకోశము (ఇంగ్లీషు-తెలుగు) (English-Telugu DICTIONARY)

--------- Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు ) రచనలు -------------

* ఆధునిక తెలుగు నాటకరంగం వ్యాసాలు : 34 *నాటకం అల్పాయుష్మాన్ భవః !*

& 35 *నాటకాంతంహి సాహిత్యం !* & 36 *కావ్యేషు నాటకం రమ్యం !*

& 72 *సర్వ జన రంజకం నాటకం!* & * *తెలుగు నాటక రంగం* (వ్యాసాలు)

* 38 నాటకం వేయనివ్వండి.. ప్లీజ్! (వ్యాసాలు) & 37 నటిద్దాం...రండి ! (వ్యాసాలు)

* *నా నా టి నా టి క కథలు* (నా కథలు నాటి కథలు నాటిక కథలు)

(10-కథలు& 20-పాటలతో *చంద్రిక* (జానపద నృత్య గేయనాటకం)&2-మూకాభినయ నాటికలు

*కోతివిద్యలు కూటికొరకే* (జంతు సంరక్షణ); *మనసారా...మాను సారా...* (మద్యపాన నిషేధం)

* *ఏకోనారాయణ* (ఏక పాత్ర నాటిక) & *మనిషి లో మనిషి* (ఒకటిన్నర నిమిషాల నాటిక)

-*ఎంకి* (జానపద నృత్య గేయ నాటకం) & *మనిషి మనిషే* (మూకాభినయ నాటిక)

* *కనరు వినరు మూర్ఖులు* (ఆరోగ్యకరమైన ప్రయోగాత్మక నాటిక)

* *నీ కన్నా పశువు నయం* (పిల్లలు-పశువుల్లా, ఆడి- పాడి-చెప్పే నీతి కథ)

* *కనబడుటలేదు* (అక్షరజ్యోతి- బాల కార్మికుల నాటిక)

* *క్యూ (1,2,3,4,5)* (ఆధునిక వీధి నాటకం-వినియోగదారుల ఉద్యమనాటిక)

* *ఆలు* & *కన్నె కన్న కలలు* (మగ పాత్రలేని నాటిలు)

* *రక్తం రంగు ధారం* (THREAD OF SCARLET) అపరాధ పరిశోధన,అనువాదనాటిక

*42 గ్రహణం విడిచిన పూర్ణిమ* (స్త్రీ వాద నాటిక - మద్యపాన నిరసన నాటిక)

*41 ఆ...క...లి...* (CRY OF THE POOR) -ఆ...క...లి...చావాలి. మనుషులు కాదు.

*46 దేహాంతరప్రాప్తి* (పునర్జన్మ లేక ముక్తి) (నవలా నాటకం) తెలుగులో తొలి ప్రయోగం!

56) *చిన్నమ్మాయి పెళ్లితాంబూలం* (స్త్రీ పాత్రలేని నాటిక)

57) *వ.ని.త.* (స్త్రీ పాత్రలేని నాటిక) (ప్రయోగాత్మక నాటిక)

58) *తీరని బంధం* (స్త్రీ పాత్ర లేని నాటిక)

59) *ఎంకి* (జానపద నృత్య గేయ నాటకం) శ్రీనండూరివారి ఎంకిపాటలు ఆధారం

60) గబ్బిలము (చారిత్రక పద్యనాటకం) శ్రీగుఱ్ఱం జాషువా ఖండకావ్యం ఆధారం

64) నత్ (స్వీయ నటనా నాటిక), మాయామయము (దృశ్యంలో నటుడు లేని నాటిక)

యం.ధర్మరాజు(ప్రయోగాత్మక ఏకపాత్రాభినయం),యూనియన్ లీడర్ (ఏకపాత్ర ప్రాసంగిక నాటిక)

76) బలవంతురాలుఏకపాత్ర సంభాషణం), మూడు ముగింపులు !?

కలికి కామాక్షి (గేయనాటిక), విముక్తి (కిడ్నాప్ కథ), ఓ శ్రామిక గీతం (నృత్యం)

* *రంగాలంకరణ* (తెలుగు విశ్వవిద్యాలయం -ప్రసంగము)

50) ప్రయోగాత్మక నాటకరంగం (అమెరికా 3 వ తెలుగు మహాసభలు -ప్రసంగము)

51) నాటకం-తెలుగు భాష,సాహిత్యం,పత్రికా రచన(యు.జి.సి. జాతీయ సదస్సు-ప్రసంగం)

52) ఆధునిక తెలుగు నాటక రంగం-దృశ్యపరికల్పన (ఎ.యూ. సెమినార్-ప్రసంగం)

53) జానపద కళలు (చిత్రలేఖనం) (రాష్ట్ర స్థాయి సదస్సు-ప్రసంగం)

* *రారాజు* (స్వీయ చరిత్ర) & *47 ప్రయోగాత్మకనాటక చక్రవర్తి* (జీవిత రేఖాచిత్రణ)

* *నటాలి చరిత్ర'* & * *శ్రీ కళా కౌముది చరిత్ర*

* *రారాజు కవితలు* (గురజాడ, గిడుగు, గరికపాటి, పాతూరి, ఉగాది కవితలు, సాయి పాటలు)

* ఏక పాత్ర (అభినయము, రచన, దర్శకత్వము) & * లఘునాటికలు (SKITS)



కథా రచయిత, ప్రయోగాత్మక నాటక రచయిత, కవి, వక్త,
ప్రయోక్త, కార్యకర్త, నాటక ప్రవక్త, రేడియో వక్త, విద్యావేత్త,
బహుభాషా వేత్త, యోగాభ్యాసకుడు, ఉపాధ్యాయుడు, రైతు,
ఫోటో గ్రాఫర్, ఈతగాడు, నాటక - చిత్రకళా న్యాయనిర్ణేత,
చదరంగం ఆటగాడు,ప్రచారకుడు,ప్రయాణీకుడు,రూపశిల్పి,
రంగశిల్పి, విమర్శకుడు, నటుడు, దర్శకుడు, చిత్రకారుడు,
అనువాదకుడు, ఇంజినీర్, శతాధిక శ్రవ్య ప్రసంగ కర్త,
సహస్రాధిక ప్రసంగ కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి.

---

***రచయిత*** - Er. కొత్తపల్లి బంగార రాజు. - ***కలం పేరు*** - రారాజు.

***జన్మదినం*** - 1 , ఫిబ్రవరి, 1947 - 'ప్రయోగాత్మక నాటకరంగ దినోత్సవం'

***వక్త*** - ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ (అమెరికా) సభల్లో (**1 3 5 0**) ప్రసంగించిన **'సహస్రాధిక ప్రసంగ కర్త'**.

- **ఆకాశవాణి** విశాఖ కేంద్రంలో **(105+3)** ప్రసంగించిన **'శతాధిక శ్రవ్య ప్రసంగ కర్త'**.

***నటన*** - సౌజన్యారావు(కన్యాశుల్కం),రాజాఈడిపస్(రాజాఈడిపస్),లార్డ్ మెకార్డీ(జాతీయజ్యోతి),శంకరం(ఫణి)

***దర్శకత్వం*** - శిరీషిక(డా.అబ్బూరి),విదూషకుని ఆత్మహత్య(శ్రీశ్రీ), యుగసంధ్య(డా.అత్తిలి),ఎంకి(నండూరి)

***రంగశిల్పి*** - శిరీషిక(డా.అబ్బూరి),లయ(డా.అబ్బూరి),రాజాఈడిపస్(ఎల్.సుబ్బారావు),సినీవాలి(సి.ఆత్రేయ)

***రూపశిల్పి*** - క్యూ(1,2,3,4,5),కోతివిద్యలు కూటికొరకే,మనసారా...మాను సారా...,కనబడుటలేదు(రారాజు)

***రచనలు*** - నీ కన్నా పశువు నయం, కనరు వినరు మూర్ఖులు, ఏకోనారాయణ, దేహాంతరప్రాప్తి, **ఆలు**, క్యూ

***రంగస్థల గ్రంథాలు*** - బాల నటశిక్షణ, సద్యోనటన, సంభాషణలు, రంగస్థల రహస్యాలు, రంగ శిల్పము, పాత్రధారణ, నటన, దర్శకత్వం, నాటకప్రతి, బెస్ట్ సెట్, దీపనశిల్పం, దుస్తులు, నటశిక్షణాలయం, టీ.వీ.&స్క్రీన్ యాక్టింగ్, నటనలో ఉత్తమశిక్షణ, నటనకు నాంది, నటనాశిల్పం, నాటక శైలి, మేకప్, ఆధునిక నాటక రంగం-ప్రయోగాలు, పాశ్చాత్యనాటక కర్తలు, నాటక రచయిత, నటుడు, దర్శకుడు, ఆదర్శమూర్తులు, కవిశేఖరులు, రంగరత్నాలు, నటశేఖరులు (20 సంగ్రహ జీవిత చరిత్రలు) .......

***వక్త :*** మన నాటక రంగం (ప్రసంగములు); 'మానవుడే నా సందేశం' (ఆకాశవాణిలో 105 ప్రసంగాలు)

***వ్యాస కర్త*** : నాటకం అల్పాయుష్మాన్ భవః !, నాటకాంతంహి సాహిత్యం !, కావ్యేషు నాటకం రమ్యం!, సర్వ జన రంజకం నాట్యం!, తెలుగు నాటక రంగం మొ॥ వ్యాస సంకలనాలు.

***కవి*** : 'రారాజు కవితలు' (కవితా సంకలనం)

***కథకుడు*** : 'నా నాటి నాటిక కథలు' (కథా సంకలనం)

***టీ.వీ.నటులు*** : ' **వేట**' (సి.ఐ.పాత్ర, టెలీ ఫిల్మ్-2005); 'స్ట్రగ్లర్స్' (ఫాదర్ పాత్ర, టెలీ ఫిల్మ్-2010)

***ఇంటర్వ్యూలు*** : ఆకాశవాణి విశాఖ; దయాల్ సిటీ కేబుల్; ఆర్ టీ.వీ.; 41 పత్రికా ఇంటర్వ్యూలు.

***ఉపాధ్యాయుడు*** : **నట శిక్షణాతరగతులు** & ఎ.యూ. థియేటర్ ఆర్ట్స్ (ఎక్స్‌టర్నల్-ఫేకల్టీ & ఎగ్జామినర్)


***పదవులు*** - కన్వీనర్ 'నటాలి' & వ్యవస్థాపకులు 'శ్రీకళా కౌముది' (**Cell** 93472 68860)

***నివాసస్థలం*** - **MIG-IIA** 287 వినాయకనగర్, పెదగంట్యాడ, విశాఖ-44 (**Ph.** 0891-2516758)

***స్వగ్రామం*** - పాలకోడేరు, భీమవరం తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా. (**Ph.** 08816-248 363)

**' నటాలి ' నట శిక్షణాలయంలో పోష్టల్ ట్యూషన్ కలదు-ఈ అవకాశమే మీ అదృష్టం !!!**

# ఆలు (మగ పాత్ర లేని నాటిక)

Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు )

---

ప్రథమ తయారు - 25-01-2006
( మా పెద్ద కోడలు ఉషాబిందు 27వ పుట్టినరోజు )

ప్రతులు - కోరిక మీద కావలసినన్ని-

వెల - **30** రూ॥ లు

హక్కులు - సర్వ హక్కులు రచయితవి.

మనవి -" నాటక సమాచారం పంపండి! నాటక గ్రంధ రచనకు సహకరించండి! "
-" నాటక గ్రంథాలు కొని, చదవండి! నాటకరంగ ప్రగతికి సహకరించండి! "
-" నాటక రంగానికి ప్రచారం తక్కువని మర్చిపోకుండా సహకరించండి! "
-"మీ అమూల్యమైన సూచనలు,సలహాలు వ్రాసి, నటాలికి సహకరించండి!"

ప్రతులకు - రచయిత / కన్వీనర్ / డైరెక్టర్ ( 'నటాలి' )& పోష్టల్ ట్యూషన్
MIG - II A 287 (VUDA Colony), Vinayak Nagar ,
PEDA GANTYADA (PO), Visakhapatnam-530 044
RES. PH. (0891) 2516758.



చేత - నటాలి
(Experimental Theatre Centre)

# అంకితం



**మాతృదేవోభః**

భక్తితో
కొత్తపల్లి  బంగార రాజు ( రారాజు )
రచయిత



# నటీమణులైన తరుణీమణులకు ఓ చిన్న మాట !

**" వందేమాతరం "**

**ఎందరో మహానుభావులు ! అందరికీ వందనాలు !!**

తరుణీమణులు అందరూ నటీమణులు కారు !

తరుణీమణులు ఏకొందరో నటీమణులు అవుతారు !

ఇందులో ఔత్సాహికులు కొందరైతే, వృత్తి కళాకారిణులు కొందరు.

ఈ నాటిక ఔత్సాహికుల కోసం వ్రాసినదే !మహిళా మండలి సభ్యుల కోసం వ్రాయబడింది !

నేను బి.హెచ్.పి.వి.లో ఇంజినీర్‌గా పని చేస్తుండగా లేడీస్ క్లబ్ సభ్యులు కోరిక మీదట " ఆలు " (మగ పాత్ర లేని నాటిక) వ్రాశాను. ఇది మగువల నాటిక ! సంసారపక్షంగా వ్రాయటం జరిగింది. వ్యక్తిత్వ వికాశం మీద స్త్రీల సాహిత్యం చదివి దీన్ని వ్రాశాను. సామాన్యంగా సోదరీమణులలో ఉన్న చిన్నచిన్న అవలక్షణాలను తీసుకొని స్త్రీవ్యక్తిత్వ వికాసంకోసం మెరుగులు దిద్దటం జరిగింది. ఇందులో సంఘటనలు కేవలం కల్పితం. తరచుగా నిత్య జీవితంలో జరుగుచున్నవే ! సున్నిత మనస్కులైన సోదరీమణులు ఈ చిన్న సంఘటనలకు కూడా ఇబ్బందిగా ఫీల్ అయితే నాటిక ప్రదర్శించలేరు. (ఇందులో రెండు పాటలు మా అమ్మగారు రాసినవి.)

ఆంధ్ర దేశంలో మహిళా మండలి లో నాటకాలు ఎందరు వేస్తున్నారు ? అతి తక్కువ అనే చెప్పాలి! అందులో వ్యక్తిత్వ వికాసం మీద నాటిక ప్రదర్శించాలనుకొనేది ఎందరు ? ఈ సమాధానం మీద ఈ నాటిక ప్రదర్శన ఆధారపడి ఉంది ! మగవారు నాటికలు వేసే సంఖ్య ఎక్కువ ! అందుల్లో పోటీనాటికల్లో వేసేవి అత్యధికంగా ఉంటాయి !వాటికి రాసేవారూ ఎక్కువే !

స్త్రీ పాత్రలేని నాటికలు ఎక్కువే! వీటికి ప్రదర్శనా సౌలభ్యం ఎక్కువే! మగ పాత్రలేని నాటికలు తక్కువ! వీటికి ప్రదర్శనా సౌలభ్యం కూడా బహు తక్కువే! అయినా రాయడం దండగ కాదు! స్త్రీల నాటికలు లభ్యం కాక ప్రదర్శించలేని సోదరీమణుల కోసం ఐనా రాయాలి! స్త్రీల నాటక రంగాభివృద్ధికి రచయితలు తమవంతు కృషి చేయవలసిన అవసరం ఉందనుకొంటున్నాను!

ఏ.ఎస్.రాజా జూనియర్ కళాశాల(విశాఖ) విద్యార్థినిలు ప్రదర్శించడానికి ఓ నాటిక కావాలని ప్రిన్సిపాల్ శ్రీమతి అనసూయ రాజు కోరినప్పుడు " కన్నె కన్న కలలు " రాసి ఇచ్చాను. వారు ప్రదర్శించారు. ఈ నాటిక మహాకవి శ్రీశ్రీ " గుమస్తా కల " ఇన్‌స్పిరేషన్ తో వ్రాశాను.

తరుణీమణుల్లో ఎక్కువ మంది టీ.వీ. ; సినీమాల్లో నటీమణులు కావవాలను కొంటారు. అవి జీవనోపాధి కల్పిస్తాయి గాబట్టి ! గ్లామర్ కూడా ఉంది గాబట్టి ! మన తెలుగు నాటక రంగం - వృత్తి నాటక రంగం కాదు దాన్ని నమ్ముకుంటే జీవనోపాధి శూన్యం !బహుమతులు వేటాడుతూ సంతోషించవలసిందే !

పోటీ నాటకాలకు వెళ్లే చాలా మంది మగవారు వేరే ఏదైనా వృత్తి చేస్తూ ,ప్రవృత్తి గా మాత్రమే నాటక రంగం లోకి వస్తారు. వృత్తి, ఉద్యోగాల్లో ఉన్న తరుణీమణులకు నాటకరంగం అక్కర్లేదు ! నాటకరంగంలో నటీమణులకు ఉపాధి లేదు? పోటీ నాటక రంగంలో రెమ్యూనరేషన్ తక్కువ, ఐనా సీజనల్ మాత్రమే! వసతులు కూడా అంతంత మాత్రమే !పైగా స్త్రీ పాత్రలు స్త్రీలే వెయ్యాలని-ఓ రూలు తగలడింది?! స్త్రీ పాత్రలు లేని నాటికలు పోటీ నాటకాల్లో ఉంటాయి! కాని, టీ.వీ. షోల్లో ; సినీమాల్లో స్త్రీ పాత్రలు లేనివి ఉండవు ? అన్నీ స్త్రీ పాత్రలున్న నాటికలు పోటీ నాటకాల్లో ఏనాటికైనా ప్రదర్శించబడేనా? ఆనాటి నుంచి స్వర్ణయుగం వచ్చినట్లే !

సర్వేజనః సుఖినోభవంతు ! జైహింద్ !!!

దీ. 22-11-2005 కొత్తపల్లి బంగార రాజు



మగువల నాటిక

# ఆలు

(మగ పాత్ర లేని నాటిక)

(మహిళా మండలి నాటిక)

---

పాత్రలు :

1) సుగుణ: ఓ యిల్లాలు, ఇంటి యజమానురాలు, - 35 సం .
మహిళామండలి అధ్యక్షురాలు

2) సుందరి: సుగుణ చెల్లెలు, పాడగలదు, నృత్యం చేయగలదు, అందగత్తె - 25 సం.

3) కాంచన : పొరిగింటావిడ,కొత్త చీరలన్నా పిండివంటలన్నా మహా ఇష్టం - 32 సం.
మహిళామండలి సెక్రటరీ

4) కాంతం: పొరిగింటావిడ,ఎరువు-అరువు-అప్పులతో జీవనం - 40 సం.
మహిళామండలి ఉపాధ్యక్షురాలు

---

రంగాలంకరణ :

2 - విధములు - మహిళా మండలి సభా వేదిక - సుగుణ ఇల్లు.

రంగస్థలం 2 భాగాలుగా చేయాలి.

1)-రంగస్థలము ఎగువ భాగం అంటే వెనుక తెర దగ్గర ఎత్తైన ప్రదేశముగా ఉంటుంది. ( అంటే సమతలాలు తో చేసినది.) దాని మీద ఓ టేబుల్, దాని వెనుక నాలుగు కుర్చీలు వేసి ఉంటాయి. టేబుల్ ప్రక్క ఓ ష్టాండ్ మైక్ అమర్చి ఉంటుంది.

2) - రంగస్థలము దిగువ భాగం అంటే స్టేజి ముందు భాగంలో నటికి ఎడమ ప్రక్క సోఫా సెట్ వేసి ఉంటుంది. నటికి కుడి ప్రక్కన ఓ చిన్న టేబుల్ , ఓ కుర్చీ వేసి ఉంటాయి. టేబుల్ మీద అద్దం, పుస్తకాలు, టేబుల్ లైట్ , రేడియో అందంగా అమర్చి ఉన్నాయి. ప్రక్కన టీ.వీ., ష్టాండ్ మీద ఉంది. టీ పాయ్ మీద యాష్ ట్రే , ఫ్లవర్ వాజ్, దిన పత్రికతో పాటు, కొన్ని పత్రికలు ఉన్నాయి.

గమనిక : మహిళామండలి వేదిక నుంచి మాట్లాడుతూ ఉండగా పైన సూచించినట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఫ్లాష్ బాక్ లోకి వెళ్లి నప్పుడు - పైన సూచించిన 1) లో ఉన్న ష్టాండ్ మైక్ తీసి వేసి, టేబుల్ వెనుక రెండు కుర్చీలు ఉంచి, ఎడమ, కుడి ప్రక్కలకు ఒక్కొక్క కుర్చీ వేసి, డైనింగ్ టేబుల్ గా మార్చాలి.

---

( తెర తొలగింది )

(రంగస్థలం అంతా చీకటిగా ఉంది. స్పాట్ లైట్స్ ఎగువ రంగస్థలం వేదిక మీద, టేబుల్ - నాలుగు కుర్చీల మీద కాంతి పడింది. కాంత, సుగుణ, కాంచన, సుందరి వరుసగా కుడి నుంచి ఎడమకు కుర్చీల్లో కూర్చొన్నారు.)

సుగుణ : (చేతిలో కాగితంచూచి, లేచి, మైకులో) ప్రార్థన !

సుందరి :(లేచి వెళ్లి, మైకు సర్ధి , ప్రార్ధన మొదలు పెట్టింది. అందరూ లేచి నిలబడ్డారు.)

శ్రీ...

పాకి రా రా  బాల గోపాలా ...
వెండి గిన్నెలో వెన్న పెట్టితి
పసిడి గిన్నెలో పాలు పోసితి
ఆరగించ రారా బాల గోపాలా ॥  పాకి రా రా ॥



వేదమనే మురళి ఇదేనా
విజ్ఞానమునే వినిపించరా
కృష్ణా ! వినిపించరా ...          ॥  పాకి రా రా ॥

అజ్ఞానమనే చీకటి మాన్పరా
విజ్ఞాన మనే జ్యోతి నీయరా
కృష్ణా ! జ్యోతి నీయరా ...        ॥  పాకి రా రా ॥

విశ్వమిదే నా బ్రహ్మాండమదేనా
విశ్వబ్రహ్మాండము కానగచేయరా
కృష్ణా !  కానగచేయరా ...        ॥  పాకి రా రా ॥



అమరులెందరో ఆగియుంటిరి
ఆదియనే మూలమాలపించరా
కృష్ణా !  ఆలపించరా ...        ॥  పాకి రా రా ॥

(అందరూ కూర్చొన్నారు - సుదరి వెళ్లి కూర్చొంది.)

**సుగుణ** : (మైక్ దగ్గరకొచ్చి, కాగితం చూస్తూ) అధ్యక్షుల ప్రారంభోపన్యాసము. (చదివింది. తర్వాత ఉపన్యాసధోరణిలో) మన మహిళామండలి ఉపాధ్యక్షురాలు అయిన శ్రీమతి కాంతం గార్కి, సెక్రటరీగారు శ్రీమతి కాంచనగార్కి , సోదరీమణులందరికీ నా హృదయపూర్వక నమస్కారములు. వక్తగా పాల్గొన్న నా సోదరి శ్రీమతి సుందరికి శుభాకాంక్షలు.

ఈ రోజు మన మహిళామండలి వార్షికోత్సవము జరుపుకొంటున్నాము- సంతోషము. గత అనేక సంవత్సరాల నుంచి వార్షికోత్సవాలు యధావిధిగా నిర్వహిస్తున్నాము. దీనికి తార్కాణం మన మహిళామండలి సభ్యుల సంఘీభావమే ముఖ్యకారణం అని చెప్పక తప్పదు. ఇదే విధముగా ఇక ముందు కూడా ఘనముగా జరుపుకోగలమని ఆశాభావం నాకు కలుగుతోంది. అది అంతా మీ అందరి సంఘటిత శక్తి మీద కృషి మీద ఆధారపడివుంది. మనం ఈ సంవత్సరం మీ అందరి సహాయసహకారాలతో అనేక కార్యక్రమాలు - ' స్త్రీ విద్య ', 'వయోజనవిద్య','పొదుపు', 'వంటగ్యాస్ వినియోగం', బుట్టలు అల్లికలు', బొమ్మలు తయారీ', 'కుట్టుమెషిన్లు పంపిణీ','చల్లని పానీయాలు తయారీ',జామ్ తయారీ', 'వైద్యనిపుణుల క్యాంప్',... ఎన్నో ఉపయోగకరమైన కార్యక్రమాలతోపాటు మరెన్నో సాంస్కృతికకార్యక్రమాలు కూడా నిర్వహించాము. సునామీ బాధితుల సహాయార్థం డబ్బులు - బట్టలు సేకరించి పంపించాం... పేదవిద్యార్థుల చదువులకు సహాయం చేశాం ... అన్నీ మీకు తెలుసు ! అన్నింటికీ మీ సహాయ సహకారాలు అందిస్తున్నారు.... ధన్యవాదములు !

ఇక ఈరోజు కార్యక్రమానికి వస్తే - మొదట శ్రీమతి సుందరి " సంఘం మీద సినీమాల ప్రభావం" - అనే అంశం మీద ప్రసంగిస్తారు.

తర్వాత మన ఉపాధ్యక్షురాలు శ్రీమతి కాంతం గారు " పొరుగువారిని ప్రేమించుము " అనే అంశం మీద అనుభవపూర్వకంగా వివరిస్తారు.

చివరిగా మన సెక్రటరీ శ్రీమతి కాంచన గారు " మహిళలు - పిండివంటలు" అనే అంశం మీద తమ అనుభవపూర్వకమైన వివరణ ఇస్తారు.

ఈ సభ అనంతరం వినోద కార్యక్రమంగా "నృత్యప్రదర్శన" ఉంటుంది. సభికులంతా నృత్య ప్రదర్శన తిలకించి వెళ్లాలని కోరుతున్నాను. ముందుగా శ్రీమతి సుందరి .... (అని ప్రకటించి , సుగుణ వెళ్లి , కూర్చుంది.)

**సుందరి**: (లేచి వెళ్లి - మైక్ లో-) వేదిక నలంకరించిన పెద్దలకు, సభకు విచ్చేసిన తోటి మహిళలకు నా కళాభి వందనములు! సినిమా వల్ల సంఘం మీద చాలా చెడు ప్రభావం వుంటోంది. అతిసామాన్యు లకి కూడా అందు బాటులో ఉన్న వినోదం ఈ రోజుల్లో సినిమాయే! ఇది వరలో తోలుబొమ్మ లాటలు, వీధి నాటకాలు, స్టేజి నాటకాలు, భరత నాట్యం,భామా కలాపం, కూచిపూడి నృత్యం, హరికథలు, బుర్ర కథలు, మొ॥ కళా రూపాల ద్వారా వినోదం లభించేది.

కాని ఆట-పాట-మాట- నటన-నాట్యం- సంగీతం- ఆనందం- ఆహ్లాదం- అన్నీవున్న సినిమా అందుబాటులో ఉండడంవల్ల అందరూ సినిమాలే చూస్తున్నారు. ఈ సినిమాల్లో వాస్తవికత లోపించింది. హీరో హీరోయిన్ పాటలు- రంగురంగుల దుస్తులు- సుందరమైన ప్రదేశాలు -అద్భుతమైన భవనాల సెట్టింగ్‌లు,ఖరీదైన కార్లు -చూస్తూ అంతా భ్రమలోపడిపోతున్నారు.ఊహాలోకాల్లో తేలిపోతున్నారు. వాస్తవాల్ని గమనించడంలేదు, యువతీ యువకులు. అందరి విషయం అలావుంచి , నా విషయంలో జరిగిన సంఘటనలు ఒక్కసారి ఆలోచిద్దాం...

( లైట్స్ ఆఫ్) ( ఫ్లాష్ బాక్ ... సుగుణ ఇంట్లో డ్రాయింగ్ రూం)

( స్టాండ్ మైక్ తీసి వేయాలి, టేబుల్ వెనుక రెండు కుర్చీలు ఉంచి, ఎడమ, కుడి ప్రక్కలకు ఒక్కొక్క కుర్చీ వేసి, డైనింగ్ టేబుల్ గా మార్చాలి. నలుగురు మహిళలూ అక్కడ నుంచి తప్పుకుంటారు. సుగుణ మాత్రం దిగువ రంగస్థలంలో కుడి ప్రక్క ఉన్న టేబుల్ దగ్గర కుర్చీలో కూర్చొని పాత ఉత్తరం చదువుతోంది. మరిది గారి వాయస్ నేపథ్యం నుంచి వస్తుంది.)

గౌరవనీయులైన వదిన గార్కి నమస్కారములు ! ఇచ్చట అంతా క్షేమం, అచ్చట అంతా క్షేమం అని తలస్తున్నాను. ఆఫీసుకి ఫోన్ చేశాను. అన్న గారు టూర్‌లో ఉన్నట్లు తెలిసింది. మీ యింటికి రావటానికి టైమ్ లేక ఉత్తరం రాస్తున్నాను. అన్యదా భావించ వద్దు! క్రితంసారి మీ ఇంటికి వచ్చినప్పుడు మా కుటుంబ వ్యవహారాలు గురించి చెప్పాను. మీ చెల్లెలు సుందరికి సినిమా పిచ్చిపోలేదు. నేను ఎంత నచ్చచెప్పినా ఫలితం లేకపోయింది. అందం కోసం అలంకరణ కోసం కాస్మటిక్స్ కి చాలా డబ్బులు తగలేస్తోంది.ఇంటి పనులు అన్నీ పనిమనిషికి వదిలి వేస్తుంది. దూబరా ఖర్చులు చేస్తూఉంటుంది. ప్రతి నెలా నా జీతం కన్నా ఎక్కువ ఖర్చుఅవుతోంది. ఇలా అయితే సంసారం చేయటం కష్టం ! ( సుగుణ ఉత్తరం చదవటం ఆపి, ఆలోచనలో పడింది. ఇంతలో సినీమాకి వెళ్లిన సుందరి వస్తుంది.)

**సుందరి** : ఏమిటక్కా. అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?

**సుగుణ** : అబ్బే..ఏమీలేదు...(ఉత్తరం మడత పెట్టి, పుస్తకంలో పెట్టి...టేబుల్ లో పెట్టింది.)

**సుందరి** : అక్కా.. నువ్వు రమ్మంటే రాలేదు, కాని, సినిమా చాలా బాగుంది.రిలీజ్ అయిన తర్వాత ప్రతి రోజూ, ప్రతి ఆటా హౌస్ ఫుల్ అవుతోంది. ఎంత బాగుందో సినిమా !

**సుగుణ** : అది సరేలే.. ముందు..కాస్త బోజనం చెయ్యి, తర్వాత మాట్లాడు కోవచ్చును... ఒంటి గంట కావస్తోంది.

**సుందరి** : నీ బోజనం అయ్యిందా?

**సుగుణ** : లేదు. ఇంకా కొన్నిపనులుండి పోయాయి, పిల్లలకి కేరేజీ, మీ బావ గార్కి కేరేజీ పంపించే సరికి ఈ టైమయింది.

**సుందరి** : నీతోపాటే నేనుకూడా ... నాకూ అంత తొందర లేదులే! అక్కా .. సినిమాలో అన్నీ ఫైట్‌లే - చాలా ఎంటర్ టైన్ మెంట్ గావుంది. రెండు గంటలూ తెలియకుండా గడిచి పోయాయి. శ్రీదేవి ఓ పాటలో చాలా మంచి డిజైన్ చీరకట్టింది. ఆ డిజైన్ ఇంకా మన టౌన్‌కి రాలేదనుకుంటా....

**సుగుణ** : (ఇంతలో టేబుల్‌మీద వస్తువులు..టీపాయ్‌మీద వస్తువులు  సర్దుతోంది-ఒచొక్కా తీసి, కుట్లు ఊడిన చోట్ల కుడుతోంది.) సుందరి...ఇలారా... నీకో విషయం చెప్తాను.

**సుందరి** : రోజూ చెప్పే విషయమే కదా !

**సుగుణ** : పెద్ద దానివవుతున్నావ్..నీకు ఇంకా బాధ్యతలు తెలియకపోవడం నాకు బాధగా ఉంది. మాయింటి దగ్గర ఉండగా నీవు సినిమాకి కాలక్షేపంకోసం వెళ్తున్నావ్..సరే.. మీ ఇంటి దగ్గర ఉన్నప్పుడు కూడా ఇలా కాలాన్ని గడుపుతూ ఇంటి పనులు మానేసి సినిమాలకి తిరగడం- ఖర్చు చేయడం - మంచిది కాదని ఇంకా గ్రహించ లేక పోతున్నావ్. ఇది ఏ ఇల్లాలికి మంచిది కాదు. ఇంటి పనులు చేసుకోవాలి. ఆర్థికస్తోమత చూసుకొని ఖర్చులు చెయ్యాలి.

**సుందరి** : సినిమాలకి వెళ్లినంత మాత్రాన పెద్దఖర్చు అవదులెద్దూ!అదీ ఖర్చు అనుకుంటే ఎలా

సుగుణ:సినిమాలకేం ఎక్కువేం కాకపోవచ్చు.అలా ప్రతివిషయంలో చూసుకొంటే అది ఖర్చే అవుతుంది. సినిమాకని టిప్ టాప్‌గా తయారవటమూ -అలంకరణకోసం స్నోలు, పౌడర్లు, లిప్‌స్టిక్, బొట్లు, కాటుక, లేటెస్టు చీరలు,జాకెట్లు, మేచింగ్ కోసం గాజులు, ఆభరణాలు ఓహ్... ఇలా అన్నీ ఒక దానికొకటి తోడవుతాయి. తర్వాత రిక్షా అనీ, ఆటో అనీ ఇవన్నీ తలుచుకుంటే ... ఓ...

**సుందరి** : నీవు చేయలేవు అక్కా .. నీ తత్వం అది కాదు.

**సుగుణ** : నేనే కాదు ..ప్రతి గృహిణికి  మోతాదు మించి అనవసరం.

**సుందరి** : అయినా నీకు సినిమా అంటే ఇష్టంలేక అలా అంటున్నావు. ఆ మాత్రం వినోదం లేక పోతే ఎలా?

**సుగుణ** : వినోదం ఒక్క సినిమాలోనే  ఉందని భ్రమపడుతున్నావు.సీ షోర్ -బీచ్ కివెళ్లవచ్చు, పార్క్‌కి వెళ్ల వచ్చు, రేడియో, టీ.వీ.ల దగ్గర కూర్చో వచ్చును.ఇలా ఖర్చు లేకుండా వినోదంగా గడపొచ్చు- లేదా నీకు వచ్చినది, నచ్చినది హాబీ  అయితే కాలం గడపడంతో పాటు ఆదా చేసినట్లు కూడా అవుతుంది.

**సుందరి** : నీకు ఎంబ్రాయిడరీ వచ్చు, మెషిన్ కుట్టు వచ్చు, నాకు ఏదీ రాదు.

**సుగుణ** : రాదు అనుకుంటే ఏదీ రాదు.ఎందుకు రాదు? అని పట్టుదలవుంటే ఏదైనా నేర్చుకో వచ్చు. గుమ్మాల కర్టెన్లు, కిటికీ కర్టెన్లు, టేబులు మీద క్లాత్‌లు ఇలా అన్నీనేను చేసి

నందున  ఆ డిజైన్లు మనం వేసుకొన్నవి, ఉండటంలో ఉన్న తృప్తి , ఆనందం కొన్న వాటివల్ల రాదు కదా?!

**కాంతం** : (వచ్చింది - ఓచిన్న గిన్ని, ఓ గ్లాసు తీసుకొని వచ్చింది.) ఏమిటి ? అక్కాచెల్లెళ్లు ఇద్దరూ డోర్ కర్టెన్లు గురించి మాట్లాడు కొంటున్నారు చక్కగా ....

**సుగుణ** : కాంతంగారా ? రండి కూర్చోండి !

**కాంతం** : కర్టెన్లు అన్నీ మీరే కుట్టుకున్నందున చక్కగా ఉన్నాయి. మీ ఇంట్లో మిషన్ ఉంది. చక్కగా మీ రవికెలు మీరే కుట్టుకుంటారు. చక్కగా మీ పిల్లల బట్టలు కూడా కుట్టు కొంటారు. చక్కగా అదా చేస్తున్నారు.

**సుగుణ** : ఇందులో పెద్ద ఆదా ఏం చెయ్యగలను లెండి.

**సుందరి** : (హేండ్ బ్యాగ్ పెట్టటానికి లోపలికివెళ్లింది.)

**కాంతం** : ఇలా అన్నివిషయాల్లో చూడండి-మీ గురించి అందరూ చక్కగా చెప్పుకొంటున్నారు. చక్కగా అదా చెయ్యటం మీ తర్వాతే !

**సుగుణ** : అంతా మీ అభిమానం !

**కాంతం** : మీరు ఎప్పుడూ కాళీగా ఉండరు.చక్కగా ఏదో కలసి వచ్చే పనులు చేస్తారు. చక్కగా పాత చొక్కాలు కుట్టుకోవడమో... చక్కగాఎంబ్రాయిడరీ కుట్టడమో, చక్కగా బుట్టలు అల్లడమో చేస్తారు  ఒక్కక్షణం ఖాళీ ఉండరు. పెరట్లో పూల మొక్కలు-కాయ గూరలు చక్కగా పెచుతున్నారు. కర్వేపాకు చక్కగా అమ్మేశారు. కొబ్బరికాయలు కొట్లో ఇచ్చేశారు చక్కగా...ఇవన్నీ ఆదా కాదంటారా? మీ దగ్గర నుంచి మేం నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయి ... చక్కగా ...

**సుగుణ** : ఇంతకీ మీరు ఎందుకొచ్చారో చెప్పారు కాదు.

**సుందరి** : (లోపలి నుంచి వస్తూ) ఇవన్నీ నేర్చుకోవటానికి వచ్చారేమో ! (నవ్వుతూ)

**కాంతం** : (నవ్వింది) అబ్బే-ఏమీలేదు. చక్కగా చుట్టాలు వచ్చారు.కాఫీపొడి బదులు కావాలి.

**సుగుణ** : అలాగే ..... తప్పకుండా ... (కాంతం ఇచ్చిన చిన్న గిన్ని తీసుకొంది.)

**కాంతం** : ఆ చేత్తోనే కాస్త చెక్కెర కూడా ఇవ్వండి మళ్లీ కోటా వచ్చిన వెంటనే ఇచ్చేస్తాను.

**సుగుణ** : (కాంతం ఇస్తున్న గ్లాసు కూడా అందుకుంది) అలాగే ... (లోనికి వెళ్లింది.)

**కాంతం** : చూశావా అమ్మాయ్. మీ అక్కగారు పనిమనిషిని కూడా పెట్టకుండా చక్కగా అన్నీ సొంతంగానే చేసుకొంటున్నారు. ప్రతి విషయంలోనూ ఎంత జాగ్రత్తగా ఉంటారో ... ఏమిటి మీరు ఎక్కడికైనా వెళ్తున్నారా ... చక్కగా ముస్తాబయ్యేరు ?

**సుందరి** : లేదు ... ఇప్పుడే మోర్నింగ్ షో సినిమాకి వెళ్లి వస్తున్నాను.

**కాంతం** : అలాగా ...?

**సుందరి** : ఏమిటి ? కొంపదీసి మీకూ సినిమాలంటే ఇష్టం ఉండదా ?

**కాంతం** : ఇష్టమేనమ్మాయ్ ! సినిమాలూ... షికార్లూ ... అందరికీ చక్కగా సాగుతాయా ? అవి డబ్బులున్నవాళ్లకేగా?! మా కొచ్చే జీతాలు నెలరోజులు వస్తాయా? ఏమిటి? ఇరవయ్యో తారీఖు వచ్చేసరికి నిల్ ... చక్కగా అయిపోతాయి.

**సుగుణ** : (వచ్చింది) ఇవిగో పిన్నిగారు... (గ్లాసు, గిన్ని ఇచ్చింది)

**కాంతం** : ఇరుగు- పొరుగు మీలాంటి వారు ఉన్నారు కాబట్టి పర్వా లేదు. లేకపోతే మాలాంటి వాళ్లకి చాలా ఇబ్బందులే! మీలాంటి మంచివాళ్లు చక్కగా సహాయం చెయ్యకుండా ఉండరు. ... ఒకటో తారీఖుకల్లా మళ్లీ ఇచ్చేస్తాను, సుగుణగారూ!

**సుగుణ** : అలాగే ... దానికేం ఉంది లెండి !

**కాంతం** : చాలా థాంక్స్ అండీ ! ఈ నెల మాకు చక్కగా ఖర్చులు ఎక్కువే అయ్యాయి. టీ.వీ. కొన్నాం ...

**సుందరి** : కలరా ?

**కాంతం** : కాదులెండి ... చక్కగా కలర్ టీ.వీ. కొనాలనుకొన్నాం, కాని కుదరలేదు. మా శ్రీవారు డబ్బు లేదని గొడవ. చివరికి నా నక్లెస్ ఇచ్చాను. బ్యాంక్ లో తాకట్టు పెట్టి కాస్త అప్పు చేసి, పోర్టబుల్ టీ.వీ. కొన్నాం. ఆ మాత్రం దానికే ఇంట్లో సాధింపులు... పెడబొబ్బలూ... ఓ పెద్ద సినిమా సీనులా ముగిసింది.

**సుందరి** : మీకు ఇక సినిమా ఖర్చు తగ్గిందన్న మాట!

**కాంతం** : ఇంకా కేబుల్ పెట్టించలేదు. మా వారు ఆఫీసుకి, పిల్లలు స్కూలికి వెళ్లిం తర్వాత ఏమీ తోచదు అప్పుడప్పుడూ చక్కగా పగలు సినిమాలకి వెళ్తూనే ఉంటాను. సుందరిగారు ఇంకా కొంత కాలం ఇక్కడే ఉంటారేమో !

**కాంచన** : (ప్రవేశం)సుగుణగారూ! ఏమండోయ్ !(పిలుస్తూ) స్వీట్ చేశాను మీకు ఇవ్వాలని..

**సుగుణ** : కాంచనగారా ? ... రండి ... రండి ...

**కాంతం** : సరే .. సుగుణగారూ! నే వస్తాను. (వెళ్తుంది)

**కాంచన** : ఓ ... కాంతగారు మీ ఇంటి మీద కన్ను వేశారన్నమాట!

**సుందరి** : ఏమిటీ అలా అంటున్నారు ?

**కాంచన** : ఆవిడగారి గురించి నాకెందుకు లెండి? అయినా మీరు మంచి స్నేహితులు గాబట్టి చెప్తున్నాను. ఎందుకయినా మంచిది. కాంతంగారితో జాగ్రత్తగా ఉండండి?

**సుందరి** : మాతో చెప్ప కూడదా?

**కాంచన** : కూడదని కాదు . కాంతంగార్కి నాకూ మాటల్లేవు ...

**సుగుణ** : అందుకా ... మీరు వచ్చారనా, ఆవిడ వెళ్లిపోయారు.

**సుందరి** : గొడవ పడ్డారా ?

**కాంచన** : గొడవలు పడటం మాఇంటా వంటా లేవమ్మా! ఆవిడగారి నోట్లోనోరు పెట్టిం తర్వాత తప్పుతుందా ... గొడవ పడటం తప్పదు. ఆవిడగారి గురించి నాకెందుకు లెండి?

**సుందరి** : ఏమిజరిగిందో అంత చెప్పరాని విషయమా - కాంచనగారూ?

**కాంచన** : కాంతంగారికి తన దగ్గరున్న వస్తువులతో గడుపుకోవటం తెలియదు. ప్రతి చిన్న విషయానికి ఇరుగు-పొరుగు మీద ఆధారపడి రోజులు గడుపుతారు. బదుళ్లు - అప్పులు - ఎరువులు- మామూలే ... ఇరుగు-పొరుగు చచ్చారే... అయినా ఆవిడగారి గురించి నాకెందుకు లెండి?

**సుగుణ** : దానికేముందిలెండి ! ఇరుగు-పొరుగు అయిన తర్వాత అవన్నీ తప్పవు కాంచన గారూ! మనం సంఘంలో జీవించినంత కాలం కలసి మెలిసి ఉండక తప్పదు.కొన్ని ఇబ్బందులు పడాలి మరి !

**కాంచన** : సుగుణగారూ! మీ మనస్తత్వం మంచిది కాబట్టి మీరు కష్టంగా భావించటంలేదు. అయినా ఆవిడ వల్ల ఇంకా పెద్ద నష్టం ఏమీ మీకు కలగనట్లుంది. అయినా ఆవిడగారి గురించి నాకెందుకు లెండి?

**సుందరి** : మీకు కలిగిందా ?

**కాంచన** : నేను ఇంట్లో ఏది కావలిస్తే అది ఇచ్చే దాన్ని. మళ్ళీ మనం అడిగే వరకూ ఇవ్వక పోవటం. పదిసార్లు అడిగిం తర్వాత ఇవ్వటం జరిగేది. మనకి అడగటానికి మొహమాటం. మనం ఒక వేళ సిగ్గువిడిచి అడిగినా..మనం ప్రతిచిన్న విషయానికి గుర్తుచేస్తున్నామని విసుక్కోవటం.అయినా ఆవిడగారి గురించి నాకెందుకులెండి?

**సుందరి** : మీరు అసలు విషయం చెప్పారు కాదు.

**కాంచన** : అయినా అడుగుతున్నారు కాబట్టి చెప్తున్నాను.ఓసారి మా ప్లాస్కు తీసుకెళ్లి బద్దలు గొట్టి నెమ్మదిగా ఏమీ తెలియనట్లు వెనక్కి తిరిగి ఇచ్చేసారు. ఇదేమిటని అడిగితే - తన కేమీ తెలియదని నామీద విరుచుకు పడింది.ఈ వీధిలో ఎవరూ ఈ విడగారితో మాట్లాడరు.సరే,అయినా ఆవిడగారి గురించి నాకెందుకు లెండి? ఈ స్వీటు మీరు తిని చెప్పాలి. చాలా బాగా కుదిరింది. నెయ్యి-చెక్కెర-ఏలకులూ..ఎంత కమ్మగా ఉందో చూడండి.( ఇచ్చింది)

**సుగుణ** : ఇంకా బోజనం కాలేదు. తర్వాత తీసుకొంటాను.అయినా మీ పిడివంటలు మాకు కొత్తకాదు. మీరు ఎలగూ బాగానే చేస్తారు.

**కాంచన** : మాలతిగారు రచించిన “వంటలు- పిండి వంటలు” పుస్తకం చదివాను. అందులో ఎన్ని వంటలున్నాయో ! ( ఇంతలో సుగుణ లోనికి వెళ్లి వస్తుంది.)

**సుందరి** : అవన్నీ ఒక్కొక్కటే చెయ్యటం మొదలెట్టినట్టున్నారు.

**కాంచన** : నాకు చాలా వరకూ తెలిసినవే అనుకోండి. చాలా పుస్తకాల్లోని వంటలు పేపర్ కటింగ్స్ సేకరించి దాచాను. అవి కూడా చేస్తూనే ఉంటాను. నేను వండినన్ని రకాల వంటలు ఎవరూ వండుకొని ఉండరు.

**సుగుణ** : ఇదిగో మీ గిన్నె !

**కాంచన** : ఏమిటి జంతికలు వేసి ఇచ్చారు.

**సుగుణ** : పిల్లలకి ఇష్టం అని జంతికలు చేశాను.

**కాంచన** : ఎప్పుడూ నన్ను ఉత్త చేతుల్తో పంపరు కదా ?! నా వంట మీరు రుచి చూచి ఎలా ఉందో చెప్పాలి ? మీరు చెప్తే కాని నాకు తృప్తి ఉండదు.

**సుగుణ** : అలాగే... నేనే కాదు అందరం తిని - ఇంటిల్లపాది అభిప్రాయం చెప్తాం !

**కాంచన** : సుగుణగారూ ! మీరు కొన్న చీర లాంటిది కొంటానన్నాను కదా ? చూడండి మొన్నే కొన్నాను. మీది కాఫీ పొడుం రంగు . నాది ఈ .......... రంగు. నాకు ఈ రంగు బాగుందంటారా ? ( పైట చెంగు, చీర కుచ్చిల్లు సరిచేసుకుంటూ అడిగింది)

**సుగుణ** : మీకేమిటి ? మీరు అందంగా ఉంటారు. మీరు ఏ చీరకట్టినా చీరకే అందం.

**సుందరి** : నాకు ఓ సినిమా పాట గుర్తుకొస్తోంది. " చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది. అందమంతా చీరలోనే ఉన్నది." .. అన్నట్లు !!! (అందరూ నవ్వులు)

**కాంచన** : సుందరిగారి చీరకూడా సుందరంగానే ఉందే !!!



**సుందరి** : మాఅక్క కొన్న చీరకొన్నారు. ఇప్పుడు ఈచీర కొంటారేమో?!

కాంచన : ఎంత ఖరీదులో ఉందో ?!

**సుందరి** : ఎంతోనా ఏడు వందలు .... ఈ మధ్య జయప్రద ఓ సినిమాలో కట్టింది కూడా !

**కాంచన** : అలాగా.. అందుకే అంత బాగుంది.

**సుందరి** : మీరు కూడా ఒకటి తీసుకోండి.

**సుగుణ** : ఎందుకే నీకు ఆ గొడవ? కొనుక్కోవాలో లేదో ఆవిడగారు నిర్ణయించుకోగలరు లెద్దూ. అనవసరంగా ఆవిడను ఖర్చుకి ప్రోత్సహించటం ఏంబాగాలేదు.

**సుందరి** : నువ్వు ఎప్పుడూ ఇంతే అక్కా !

**కాంచన** : చీరకు పెట్టింది ఖర్చు ఏమిటి లెండి. మనం వాడుకో వటానికేగా ! అయినా ప్రతి ఐదు వందలపై కొనుగోలుకి ఒక లాటరీ టిక్కెట్టు ఉంది. మన అదృష్టం బాగుంటే లాటరీ తగలొచ్చు .

**సుందరి** : మీ ఇష్టం !

**కాంచన** : ఇప్పుడే వెళ్లి తెస్తా ... చూడండి ! మళ్లీ వస్తా సుగుణగారూ ! నా వంట మీద మీ

అభిప్రాయం చెప్పారు కాదు? సుందరిగారు ఇంకొన్నాళ్లు ఉంటారేమో?వస్తా. (వెళ్తుంది)

**కాంతం** : (గాబరాగా వస్తూ)సుగుణగారూ! నాలుగు కప్పూ సాసర్లు కావాలి.చక్కగా స్నేహితులు వచ్చారు. ఓ ఇరవై రూపాయిలు కూడా ఉంటే ఇవ్వండి ఫస్ట్‌కి ఇచ్చేస్తాను.

**సుగుణ** : అలాగే ...( లోనికి వెళ్తుంది)

**కాంతం** : మళ్లీ మీకు జాగ్రత్తగా అందజేస్తాను. ఎప్పుడూరాని స్నేహితులు చక్కగా వచ్చారు. మరో విధంగా మీరు అనుకోవద్దు. ఏమిటి సుందరిగారు. ఏమిటి విశేషాలు .ఇంకా మీరు ఎంత కాలం ఉంటారు. చక్కగా ...?

**సుందరి** : చక్కగా ఎంత కాలం ఉంటే మీకు ఎందుకు? మీరేం నన్నుపోషించటం లేదుగా?

**కాంతం** : ఊరికే అడిగానమ్మా ... మరో ఉద్ధేశ్యం నాకు ఏదీ లేదమ్మా ! చక్కగా ...

**సుందరి** : మీరు వచ్చిన పనేదో చక్కగా చూసుకు వెళ్లండి.(సుగుణ వచ్చింది)మీరు ఉంటారా? వెళ్తారా?ఎన్నాళ్లుంటారు ? ఇవన్నీ ఆరా తీయకపోతే మీకు నిద్రపట్టనట్లుంది.

**కాంతం** : సరే , మీరు అలా అనుకొంటే నేను ఏం చెయ్యలేను. నా మనస్సులో మరో ఉద్ధేశ్యం లేదు, అంటున్నానుగా ? దయచేసి నన్ను నమ్మండి!

**సుగుణ** : పిన్నిగారూ ! ఈ విషయం మనస్సులో పెట్టుకోకండి. అయ్యిందేదో అయ్యింది. ఇవిగో తీసుకోండి !(కప్పుల సెట్ ఇస్తుంది)

**కాంతం** : థాంక్స్ ! సుగుణగారూ! కాంతంగారేమిటి ఇలా ప్రతిదానికి వస్తున్నారను కొంటున్నా రేమో, చక్కగా మాట కలిసిందని వస్తున్నాను. మాకు ఉన్న ఆప్తులు..స్నేహితులు ...హితులు...మీరే! ఇరుగు-పొరుగు అన్న తర్వాత, ఇటు వంటి విషయాల్లో చేదోడు -వాదోడుగా చక్కగా ఉండటం తప్పదు ! చూడండి... మా ప్రక్క పోర్షన్‌లో ఉన్న వాళ్లు మా టీ.వీ. అడిగారు. పెళ్లి వారున్నారని మా వారిని మొహమాటం పెడితే కాదనలేక చక్కగా ఇచ్చాం , రెండురోజులు. ఇరుగు - పొరుగు వారన్న తర్వాత ఇటువంటివి తప్పవు అనుకొంటున్నాను. థాంక్స్ ! మరి వస్తానండీ ! అవతల స్నేహితులు చక్కగా వచ్చి ఉన్నారు. (వెళ్తుంది)

**సుగుణ** : అలాగే! సుందరి...చూశావా? భర్త దగ్గర లేకుండా ఇక్కడే ఇన్నాళ్లు గడిపినందుకు - ఇంకా గడుపుతున్నందుకు లోకం చులకనగా చూస్తుంది. పైకి అనక పోయినా చాటున మరీ అనుకొంటారు.

**సుందరి** : నీకు కష్టమైతే వెళ్లిపోతాను అక్కా ! వాళ్లకెందుకు చెప్పు నా గురించి....

**సుగుణ** : ఎక్కడికి ?

**సుందరి** : అమ్మా ...నాన్నా ... దగ్గరకి, మన పుట్టింటికి ...

**సుగుణ** : అక్కడ మాత్రం ఈ అమ్మలక్కలు ఆడిపోసుకోకుండా ఉంటారా?లోకులు -కాకులు! లోకం మాట ఎలా ఉన్నా-మన సంసారం మనం చక్కదిద్దుకోవాలి- మరిదిగారు నిన్ను అన్న దాంట్లో నాకు ఏమీ తప్పుగా తోచటంలేదు. ఆయన మాత్రం నిన్ను ఏమన్నారు? వచ్చిన జీతం కంటే ఖర్చులు ఎక్కువ అవుతున్నాయని. సినిమాలు - కాస్మటిక్స్- అవీ తగ్గించుకోమని చెప్పారు. చాకలి వాళ్లకి - పని మనుషులకి తగలెయ్యకుండా నీ అంతట నిన్ను ఇంటి పనులు చెయ్యమంటున్నారు. ఖర్చులు తగ్గించ మంటున్నారు. అంతేగా ... ఇంటి పనులు భారం అనుకొని, ఆడంబరాలు - సినిమాలు ముఖ్యం అనుకుంటే ఎలా చెప్పు !

**సుందరి** : అవన్నీ నాకు అలవాటు లేవు అక్కా!

**సుగుణ** : అలవాటు లేదు, నిజమే! నీవు చిన్నదానివి గాబట్టి అమ్మా,నాన్నా-నిన్ను గారాబంగా అల్లారు ముద్దుగా పెంచారు. నాకు తెలుసు ! నెమ్మదిగా ఒక్కొక్కటీ నేర్చుకుంటే అన్నీ అవే తెలుస్తాయి. అలవాటు అవుతాయి . సహజంగా నీవు అందంగా ఉంటావు ! నీకు విపరీతంగా ఆ కాస్మటిక్స్ వాడటం ఎందుకు చెప్పు? లిప్ స్టిక్ వల్ల పెదాలు, స్నోలూ,పౌడర్లు వల్ల చర్మం నల్ల బడటం- తప్పదు.

**సుందరి** : ఇవి ఏదో రకంగా మానుకోవచ్చును... కాని సినీమాలు మానలేను అక్కా ... ఆయన ఆఫీసుకు వెళ్లిం తర్వాత ఖాళీగా ఉండ లేకపోతున్నాను. కాలక్షేపం కావటం లేదు. సినీమాకి వెళ్లొద్దంటే - నా స్వేచ్ఛనే అరికట్టినట్లు గా భావిస్తాను. సినీమాలకు వెళ్లకుండా నేను ఉండలేను.

**సుగుణ** : సినీమా చూడటం వల్ల ఒక్క టైమ్ పాస్ తప్ప కలిసి వచ్చేదేమీ లేదు !దాన్ని చూచి మనం నేర్చుకోదగినది ఏమీలేదు. స్త్రీలను అబలలుగా చిత్రించి సహనం, ఓర్పు, శీలం, ... అంటూ ఏడుపులతో చిత్రించటం... స్త్రీని ప్రేమకలాపాలకి డ్యుయట్ లకు, క్లబ్ డాన్స్‌లకు అర్ధనగ్నంగా చూపించటానికి, రేప్ సీన్స్ పెట్టి డబ్బులు గుంజటానికి చేసే సినీ వ్యాపారం మోసాలే ! నా కెందుకో సినీమాలంటే అసహ్యం, రోత ! ఏదైనా మంచి సినీమా ఉంటే కుటుంబం అంతా కలసి వెళ్తాం ! లేకపోతే ఇంటిపనులతోనే సరిపోతుంది. అందులోనే నాకు తృప్తి ఆనందం, ఉంది !

**సుందరి** : నీకు అన్ని పనులూ వచ్చును . వాటన్నిటితో రోజులు గడిచిపోతాయి. నాకు ఏ పనులూ రావు. ఖాళీగా ఉండవలసి వస్తుంది. టైమ్ పాస్ కాక బోర్ కొడుతుంది. సినీమాలకు పోవలసి వస్తోంది.

**సుగుణ** : అలాగని సినీమాలకు పోవాలని ఎక్కడుంది ? అనేక ఇంటిపనులు చేసుకోవచ్చును. ఆదాచేసే పనులు చెయ్యక పోయినా దూబరా ఖర్చులు అయ్యేపనులు చెయ్య

కూడదు కదా? ఇంకొక్క విషయం! మనసుంటే మార్గం ఉంటుందన్నట్లు - నీకు చెయ్యాలనే ఉంటే ఏదో ఒకటి చెయ్యవచ్చును. మనం చిన్నప్పుడు డాన్స్ నేర్చు కున్నాం-నీకు వచ్చిన డాన్స్ పది మందికీ నేర్పవచ్చును కదా?! దాని వల్ల ఫీజులు గా డబ్బు కూడా వస్తుంది.

**కాంతం** : (ప్రవేశం) సుగుణగారూ!క్షమించాలి. మీ కప్పూసాసర్లు చక్కగా ఇంటికి పట్టుకు వెళ్ల కుండానే ఒకటి బ్రద్దల యిపోయింది. సైకిల్ రేషగా మీదికి వచ్చింది. డాష్ అయి నంత పనయ్యింది. చేతిలో జారిపోయింది. నన్ను క్షమించండి.

**సుగుణ** : సరేలెండి ... మీరు మాత్రం బుద్ధి పూర్వకంగా పడెయ్యాలని పడవేశారా ఏమిటి లెండి.పొరపాటు ఎవరికైనా జరగవచ్చు.

**కాంతం** : నన్ను క్షమించండి.ఆ కప్పూ సాసరు నేను కొని ఇచ్చేస్తాను. మీరు ఏమీ అనుకోవద్దు.

**సుగుణ** : సరేలెండి. అయ్యిందేదో అయ్యింది.స్నేహితులు ఇంటిదగ్గర ఎదురుచూస్తున్నారేమో వెళ్లిరండి.

**కాంతం** : క్షమించండి. మరో రకంగా అనుకోవద్దు ... వస్తాను. (వెళ్లును)

("పోస్ట్ "అని అరచి,ఓ లెటర్ లోపల పడవేస్తారు)



**సుందరి** : అక్కా ... ఉత్తరం ...(క్రింద నుంచి తీసింది)

**సుగుణ** : ఏది... ఇలా ఇయ్యి ...

**సుందరి** : అరే .. మా వారి దస్తూరీలా ఉందే ...

**సుగుణ** : అయితే చదువు.

**సుందరి** : నీకు వచ్చింది కాబట్టి నువ్వే చదువు. (ఇస్తుంది)

**సుగుణ** : వదినగార్కి నమస్కారములు !

ఇచ్చట నేను క్షేమం , అచ్చట అంతా క్షేమం అని తలస్తున్నాను.

మీ చెల్లెలు మీ నుంచి అన్నీ నేర్చుకొన్నదని తలస్తున్నాను. మా సంసారం నిలబెట్టే బాధ్యత మీ చేతుల్లో ఉంది. మీ దగ్గర ఇంటిపనులు చెయ్యటం... దూబరాగా ఖర్చులు చెయ్యకపోవటం ... అదా చెయ్యటం ... వంటివి నేర్చుకొందని తలస్తున్నాను.అవన్నీ నేర్చుకొంటుందనే మీదగ్గరకు పంపించి వేశాను. కాస్త కఠవుగా ప్రవర్తించాను. నేను ఒంటరిగా ఉండలేక పోతున్నాను. మీ చెల్లెలు ప్రవర్తన మారిందని తెలిసిన వెంటనే మీ ఇంటికి వచ్చి తీసుకువస్తాను. ఈ శుభవార్త తొందర లోనే రాస్తారని తలస్తున్నాను.

అన్నగారు టూర్ నుంచి వచ్చారని తెలిసింది. పిల్లలకు నా ఆశీస్సులు !

ఇంతేసంగతులు ! ఇట్లు మీ మరిది .......................

**సుగుణ** : చూశావా .. ఆయన మంచితనం

**కాంచన** : (ప్రవేశం) అక్కయ్యగారూ ... చీర దొరికిందండీ...మన బజారులోనే దొరికింది.

**సుందరి** : బలే కొనేశారే !

**కాంచన** : సుగుణగారూ ! ఈ రంగు నాకు బాగుంటుందంటారా ?

**సుగుణ** : బాగానే ఉంది. ముఖ్యంగా మీకు నచ్చిందిగా ...

**కాంచన** : రెండు లక్కీడిప్ కూపన్లు కూడా ఇచ్చాడు!అదృష్టం బాగుంటే తగిలినా తగల వచ్చు.

**సుందరి** : ఎంతకి కొన్నారు ?

**కాంచన** : ఏడు వందల పాతిక రూపాయిలు. (725 రూ॥లు.)

**సుందరి** : నేను ఏడు వందల రూపాయిలకే (700 రూ॥లు) కొన్నట్లు గుర్తు !

**కాంచన** : అసలే పండగ సీజన్. బాగా రష్ గాఉంది.జనం కిటకిట లాడుతున్నారు.ఇక బేరం ఆడలేదు. మా ప్రక్కింటి సూర్యకాంతం గారు పిల్లలతో వచ్చి బట్టలు తీస్తున్నారు. అయినా ఆవిడగారి గురించి నాకెందుకులెండి? (టీ పాయ్ మీద పత్రిక తీస్తూ) ఏమిటి అప్పుడే కొత్త పత్రిక వచ్చేసిందా ?(పేజీలు తిరగవేసింది) ఏదో కొత్తరకం బజ్జీల గురించి రాసింది. ఇంతకీ నేను వండిన స్వీటు తిన్నారా ?మా ప్రక్కింటి సూర్యకాంతం గార్కి కూడా ఇచ్చాను. ఆవిడగారు తిని చాలా బాగున్నాయన్నారు. సరే ఆవిడగారి గురించి మనకెందుకులెండి?

**సుగుణ** : ఇంకా లేదండీ ... బోజనం అవలేదు. టైమ్ అలా గడిచి పోయింది.

**కాంచన** : ఇంకా బోజనంకాలేదా ? సరే ..నేను మళ్లీ వస్తాను.

**సుగుణ** : సుందరీ... పదమ్మా ఇక బోజనం చేద్దాం ! అన్నీ అరేంజ్ చెయ్యి .

**కాంచన** : నాకు ఈ పత్రిక ఒకసారి ఇవ్వండి మళ్లీ ఇచ్చేస్తాను. ఇందులో బజ్జీలు వండటం గురించి ఇచ్చారు. చేసి చూస్తాను. మా ప్రక్కింటి సూర్యకాంతం గారు ఎప్పుడో ఒక సారి బజ్జీలు చేసి ఇచ్చారు. అంత బాగా లేవు. అయినా ఆవిడగారి గురించి మన కెందుకులెండి? నేను బజ్జీలు వండి చాలా కాలం అయ్యింది. దీన్ని బట్టి చేస్తాను.

**సుగుణ** : అలాగే ... పత్రిక తీసుకొని వెళ్లండి.



**కాంచన** : వస్తాను. (వెళ్లును)

(బోజనానికి టేబుల్ మీద ప్లేట్స్ అవీ అరేంజ్ చేస్తుంటారు.)

**సుగుణ** : బోజనానికి లేటు అయిపోయింది.

**కాంతం** : (పరుగున వచ్చిఅంది) ఏమండోయ్...ఇది విన్నారా? ఎంత ఘోరం జరిగిపోయిందో?

**సుగుణ** : ఏమయింది కాంతంగారూ !

**కాంతం** : మా టీ.వీ. ప్రక్కపోర్షన్ వాళ్లు పట్టుకెళ్లారన్నానుగా-చక్కగా...

**సుగుణ** : అవును...

**కాంతం** : వాళ్ల పిల్లలు దెబ్బలాడుకుంటూ టీ.వీ.ని కదిపేశారు... చక్కగా...

**సుగుణ** : అంతేనా ... ఏమిటో అయ్యిందనుకున్నాను.

**కాంతం** : అన్నంత పని అయ్యిందండీ ...

**సుగుణ** : ఏ మయ్యింది?

**కాంతం** : చక్కగా ముక్కలయ్యింది ... పాడు చేసేశారు... నాకు తగిన శాస్తి జరిగింది. ఎరువు సొమ్ము బరువు చేటు ! అని నా సొమ్ము పోయాక బాగా అర్థమయ్యింది.

**సుగుణ** : పాపం ! ఎంత పని జరిగింది ?! కొని ఇస్తారేమో లెండి !

**కాంతం** : చక్కగా ఎంతో మక్కువగా కొన్నాం .. ముచ్చట తీరకుండానే ముక్కలైపోయింది. ఈ విషయం చెప్పి పోదామనే వచ్చాను. ఎప్పుడు కొనిస్తారో ? ఏమిటో ? అసలే వాళ్లు డబ్బు ల్లేని వాళ్లు.అప్పులతో పెళ్లి జరిపిస్తున్నారు. మా టీ.వీ.కొనిస్తారని ఆశ లేదు.

(లైట్స్ ఆఫ్)

(వెంటనే సీన్ లో మార్పు చేయాలి. డైనింగ్ టేబుల్‌ని మీటింగ్ వేదికగా మార్చాలి. కుర్చీలను టేబుల్ వెనక్కు వెయ్యాలి. ప్లేట్సు, మొ॥ తీసి వేయవలెను. మైక్ పెట్టాలి. సుందరి మేకప్ చేసుకోవటానికి వెళ్లినందున కుర్చీ ఖాళీగా ఉంది.కాంతం మైక్ దగ్గర నిలబడి ఉంటుంది.)

<u>**కాంతం** :</u> అందుచేత సోదరీ మణులందరికీ నేను చెప్పేది ఏమిటంటే - మానవుడు సంఘజీవి - సంఘం అంటే మనం - మన చుట్టూ ఉన్న వాళ్లు నిత్య జీవితంలో ఒకరిమీద ఒకరు ఆధారపడి బ్రతకటం సహజం! అయినంత మాత్రాన ఒకరికి మరొకరు ఇబ్బందిగా ఉండకూడదు. కష్టం కలిగించ కూడదు. తగినంత అవసరం వస్తే నే కాని పొరుగు వారిమీద ఆధారపడటం మంచిది కాదు. చీటికీ - మాటికీ పొరుగు వారిని ఇబ్బందులు పెట్టకూడదు. తగినంత అవసరం వచ్చినప్పుడు , ఆపదల్లో ఉన్నప్పుడు ఆదుకోవటం నేర్చుకోవాలి. " పొరుగు వారిని ప్రేమించుము" వాళ్లే మనను వెంటనే ఆదుకొనేది, చేదోడు - వాదోడుగా ఉండేది... నమస్తే ! (వెళ్లి కూర్చొంటుంది)

**సుగుణ** : ఇప్పుడు " మహిళలు - పిడి వంటలు " - అన్న అంశం మీద మన సెక్రటరీ శ్రీమతి కాంచన గారు మాట్లాడతారు (మైక్ లో చెప్పి వెళ్లి కూర్చొంది.)

**కాంచన** : (వెళ్లి మైక్ లో మాట్లాడుతుంది)

గౌరవనీయులు మన మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ గార్కి, ఉపాధ్యక్షురాలు శ్రీమతి కాంతం గార్కి, శ్రీమతి సుందరి గార్కి, తోటి సభ్యులకు నమస్కారములు - " మహిళలు - పిడి వంటలు " -నేను ఇది వరలో పిండివంటలు అంటే ఎక్కువగా వ్యామోహంలో ఉన్నందునే ,ఈ విషయం నాకు ఇచ్చారు, అనుకుంటాను. కనిపించిన పుస్తకాల్లో ని పిండివంటలు చెయ్యటం- దాని గురించే ఎక్కువ మాట్లాడటం జరిగేది. తినటానికి ఏదో మంచిగా వండుకోవాలేకాని, వంట కోసం వండు కోవటం- వండినాం కదా అని బలవంతాన తినటం -

చెడ్డే అవుతుంది. సుగుణగారు ఎంత బాగా పిండి వంటలు వండినా, ఆ విషయాలు ఎప్పుడూ అతిగా ప్రస్తావించేవారే కాదు. నిత్యజీవితంలో వంటల్లో అవీ కలసి పోతాయి. పిండి వంటలు కొత్తవి వండు కోవచ్చును. నేర్చుకోవచ్చును. మన క్లబ్ లో కూడా పిండి వంటలు నేర్పే కార్యక్రమాలు చేపట్టాం. నా జీవితంలో ఒక సంఘటన నన్ను మార్చింది.

( లైట్స్ ఆఫ్) ( ఫ్లాష్ బాక్ ... సుగుణ ఇంట్లో డ్రాయింగ్ రూం)

(సీన్ మళ్లీ మారింది. మైక్ తీసివేయటం, కుర్చీలు సర్దటం జరుగుతుంది.) (లైట్స్ ఆన్)

(ఇంట్లో సోఫాలో కాంచన కూర్చొని ఉంది. సుగుణ లోపలనుంచి వచ్చింది.)

**సుగుణ :** పిండి వంటకు అన్నీ సిద్ధం చేశాను

**కాంచన :** (పుస్తకం చూపిస్తూ) చూశారా ... బజ్జీలు చేసే విధానం.ఎంత చక్కగా వ్రాశారో .. మేం చేసినప్పుడు చాలా బాగా వచ్చాయి. ఇంట్లో అందరూ బాగున్నాయన్నారు.

**సుగుణ :** మాకు కూడా రుచి చూపించారుగా ... బాగున్నాయి. మా పిల్లలు అలాంటివి కావాలని గొడవ చేశారు. ఆవిషయం మీతో చెప్పాను.

**కాంచన :** రండి... వండి చూపిస్తాను.

**సుగుణ :** అన్ని సరుకులూ షాప్ నుంచి ఇప్పుడే తెచ్చాను. (ఇద్దరూ లోపలికి వెళ్లారు)

**కాంచన :** (లోపలి నుంచే) పిండి కలుపుదాం ముందు ...

**సుగుణ :** పచ్చిమిర్చి తరిగే ఉంచాను. అరటి కాయ ముక్కలు కోసి ఉంచాను. అన్నీ ఇక్కడే ఉన్నాయి. ముందు తలుపు వేసి వస్తాను . మీరు చేస్తూ ఉండండి . ( లోపల వంట గదిలోంచి డ్రాయింగ్ రూం లోకి వచ్చి తలుపు వేయటానికి వెళ్లుంది.)

**కాంచన :** (లోపలి నుంచి) ఉప్పు ఎక్కడా ?

**సుగుణ :** (గట్టిగా) ప్రక్కనే ఉంది - ప్లాష్టిక్ డబ్బా ...

**కాంచన :** (లోపలి నుంచి) అలాగే !

సుగుణ : (తలుపు వేసి వస్తూ , వంట గదిలోకి వెళ్లింది) కాంచనగారూ ! చీర అంటుకుంది. అయ్యో ... చీర అంటుకుంది.

**కాంచన :** అయ్యో ... అయ్యో ... (లోపల)

( ఇద్దరూ లోపల నుంచి వస్తారు. సుగుణ , కాంచన పైట ను చేతులతో పట్టుకొని, నలుపుతూ ఉంటుంది.)

కాంచన : మీరు చూశారు కాబట్టి సరి పోయింది. లేకపోతే ఎంత ఘోరం జరిగిపోయేది. పిండి వంటలు వ్యామోహంలో పడి ఒళ్లు మరిచి పోయాను.

**సుగుణ :** మా ఇంట్లో ఇలా జరిగినందుకు చింతిస్తున్నాను. మీకు శ్రమ ఇచ్చాను. అదృష్టం! క్షణంలో ప్రమాదం తప్పింది.

**కాంచన** : నాకు జ్ఞానోదయం కలిగింది. అతిగా చేసే పిండివంటల వల్ల-వ్యామోహం పెంచుకొన్న నాకు జీవితానికే ముప్పు వచ్చేది. నా జీవితంలో ఇదే పెద్ద మార్పు ! బుద్ధి వచ్చింది. ఇకనుంచి అతిగా ప్రవర్తించను. ( లైట్స్ ఆఫ్)

(సీన్ మారింది. మైక్ పెట్టాలి, కుర్చీలు సర్దటం జరుగుతుంది. సభావేదిక గా మార్చాలి. అధ్యక్షలు ఉపన్యాసము.) (లైట్స్ ఆన్)

**సుగుణ** : ఇంతటితో ఈ సభాకార్యక్రమం ముగిసింది. ఇప్పుడు వినోద కార్యక్రమం.మన లేడీస్ క్లబ్ వారు నిర్వ హిస్తున్న ' డాన్స్ స్కూల్ ' టీచర్ శ్రీమతి సుందరి గారు నృత్య ప్రదర్శన ఇస్తారు.

(వేదికగా ఉపయోగించిన టేబుల్, కుర్చీలు అందరూ తీసి వేస్తారు.
అదే స్థానంలో నృత్యప్రదర్శన జరుగుతుంది.పాట నేపథ్యం నుంచి...)



**పాట** :

శ్రీ జగధీశ్వరా ...
నాట్యకళానిధీ శంకరా...
కాశీ విశ్వనాధా ...
గంగా, గౌరీ, అన్నపూర్ణ ప్రియా ...

నటరాజా
సకల కళా ప్రియా ప్రియా...
సృష్టి ప్రియా... లయకర్తా ...
ఆది దేవ శంభో శంకరా...

జనన - మరణ విజ్ఞానా ...
పరమేశ్వరా కాశీవిశ్వనాధా...
పార్వతీ ప్రియా శ ంకరా ...
అర్ధనారీశ్వరా జగధీశ్వరా ...

నాట్య కళానిధీ శంకరా...
శ్రీజగధీశ్వరా... ఈశ్వరా ... (నృత్యం ముగిసింది)



(మైక్ తెచ్చిపెడతారు. అందరూ నిలబడే ఉన్నారు.)

**సుగుణ** : (మైక్‌లో)శ్రీమతి సుందరికి మన లేడీస్ క్లబ్ తరపున 516 రూ॥ లు బహూకరిస్తున్నాం. ' డాన్స్ స్కూల్ ' టీచర్ గా అంగీకరించి నందుకు అందరి సమక్షంలో అభినందిస్తున్నాం. (పూల దండ వేస్తుంది.) (చప్పట్లు)

**సుందరి** : మన లేడీస్ క్లబ్ వారికి కృతజ్ఞతలు.నన్ను' డాన్స్ స్కూల్ ' టీచర్ గా నియమించి నందుకు నేను ఎంతో ఆనందిస్తున్నాను. ముఖ్యంగా మా అక్కగారు లేడీస్ క్లబ్ ,

ప్రెశిడెంట్ గారు నన్ను సినిమాల ప్రభావం నుంచి తప్పించి నాకో ఆశయాన్ని, సంకల్పాన్ని కలిగించి, ఓ మంచి మార్గం చూపించారు. ప్రతినెలా జీతం ఏర్పాటు చేసి, ఆదాయం కల్పించారు.నా కుటుంబాన్ని నిలబెట్టారు. ప్రస్తుతం అక్కగారింట్లో ఉంటూ వచ్చాను.రేపటినుంచి మా ఇంటి నుంచే వచ్చి,స్కూలు నడుపుతాను.నాకు ఎంతో మేలు చేశారు. ధన్యవాదములు...

**సుగుణ** : బహుమతి ప్రదానం. ఈ జ్ఞాపికను  సుందరి గారికి అందజేస్తున్నాం. ఇది క్లబ్ వారు ఇచ్చింది కాదు.  సుందరి - శ్రీవారే ఈ బహుమతి ఇచ్చారు. సుందరి గారి కృషికి,  కళానైపుణ్యానికి ప్రశంసిస్తూ ఇచ్చారు.దీన్ని మమ్మల్ని అందజెయ్య మన్నారు.    (చప్పట్లు)

**(లైట్స్ ఆఫ్)**      **(తెర పడింది)**      --------- ***శుభం*** ------

---

## కన్నె కన్న కలలు (బాలికల నాటిక)

---

### అంకితం



శ్రీకీర్తి - శ్రీనిత్య
మా ముద్దుల మనుమరాళ్లకు

ప్రేమతో
కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

# కన్నె కన్న కలలు

(మగ పాత్ర లేని నాటిక)

---

**పాత్రలు :**

గర్ల్స్ హాస్టల్  ఒక రూం మేట్స్



1) పావని - కలలు కనే విధ్యార్థి

2) ప్రవీణ - పావని రూం మేట్

3) భారతి - పావని రూం మేట్

మొదటి కలలో - డిగ్రీ ప్రధానోత్సవ సభలో -

4) విజయ - గవర్నర్ ,  ఛాన్సలర్

రెండవ కలలో - పెళ్లి చూపులు

5) గాయత్రీ దేవి - పావని తల్లి

6) వసుందర - పావనికి అత్తవరస

7) సుబ్బలక్ష్మి - స్నేహితురాలు

---

**(తెర తొలగింది)**

(అది ఒక హాస్టల్ రూం - ఒక కుర్చీలో పావని కూర్చొని చదువుతూనే, పుస్తకం చేతిలో ఉండగానే, నిద్రలోకి జారుకుంది. మరో ప్రక్క ప్రవీణ కుర్చీలో కూర్చొని చదువుతూ ఉంటుంది. ప్రక్కనే నేల మీదనే క్రిందనే భారతి పుస్తకాలు పరిచి, కూర్చొని రాస్తూ ఉంటుంది.)

**(లైట్స్ ఆన్)**

**ప్రవీణ** : భారతీ ! లెక్కలు చేస్తున్నావా ?

**భారతి** : అవునే... ఎంత చేసినా ఈ లెక్క తెగటం లేదు, ఆన్సర్ రావటం లేదే ప్రవీణా !

**ప్రవీణ** : భారతీ ! నీకే ఆన్సర్ రావటం లేదా ? నువ్వు లెక్కల్లో 'జమ్'వి... నువ్వు ఎన్ని సార్లన్నా చేస్తావ్ ... నీకు బోర్ కొట్టదా ... భారతీ !

**భారతి** : ఏం చేస్తాం ... లెక్కలు స్కోరింగ్ సబ్జక్ట్ కదా? తిప్పలు... తప్పవు... !!

**ప్రవీణ** : లెక్కలు  స్కోరింగ్ ఐతే కావచ్చును -కాని నాకు బోరింగ్ ! నాకు అన్ని సార్లు కాదు కదా ఒక్క సారి చెయ్యాలంటేనే బోర్ ! నేను లెక్కలు కూడా చదువుతానందుకే ... !!

**భారతి** : నువ్వు చదవనైనా చదువుతావు... పావని అదీ లేదు. రాయదు... చదవదు... నిద్రే నిద్ర ఏక నిద్ర ! అయినా పగటి పూట కూడా కలలే !!

**ప్రవీణ** : కలలు కంటూనే రోజులు గడిపేస్తోంది ?!

**భారతి** : పావనీ ! లే... నిన్నే... లే !

**ప్రవీణ** : (దగ్గరకు వెళ్లి) పావనీ, లే ! పరీక్షలు దగ్గర పడుతున్నాయ్.ఎంతసేపు నీ మొద్దునిద్ర!

**భారతి** : కుంభ కర్ణుని తర్వాత దీన్నే చెప్పుకోవాలి !

**పావని** : ఉండండే... మంచి నిద్రలో ఉన్నాను... ఒక్క ఐదు నిమిషాలు ... ప్లీజ్... డిస్ట్రబ్ చేయకండే... మీకు పుణ్యం ఉంటుంది.

**భారతి** : పుణ్యం సంగతి సరే... ముందు పరీక్షల సంగతి ఆలోచించు.

**పావని** : అలాగే లేవే ... ఒక్క ఐదు నిమిషాలు !

**భారతి** : సరే... నీ ఖర్మ... మాతో ఉన్నావ్ కాబట్టి మాకు తప్పదు... మీ అమ్మా , నాన్నా వచ్చినప్పుడు " మా పావని సంగతి మీరే చూసుకోవాలమ్మా!"... అంటూ దీనంగా మొహాలు పెడతారు, అందుకని... సరే నీ ఇష్టం ! - నువ్వు ఏం చదువుతున్నావ్, ప్రవీణా !

**ప్రవీణ** : ఫిజిక్స్ !

**భారతి** : ఫిజిక్స్‌లో లెక్కలు ఉంటాయిగా... అవి ప్రాక్టీస్ చెయ్యవా మరి?

**ప్రవీణ** : మేథ్స్ సబ్జక్ట్‌లో లెక్కలకే దిక్కు లేదు... ఇంకా ఫిజిక్స్ లెక్కలు సంగతివేరే చెప్పలా?

**భారతి** : ప్రవీణా ! అటు చూడు... పావని ఏదో పగటి కల కంటున్నట్లున్నది !

**(లైట్స్ ఆఫ్)**

---

**(మొదటి కల - పెళ్లి చూపుల ఘట్టం** - వసుందర (పావనికి అత్తవరస) , సుబ్బలక్ష్మి (స్నేహితురాలు) కలసి, పావని ఇంటికి వస్తారు. పావని తల్లి, గాయత్రీ దేవి, వాళ్లను ఆహ్వానిస్తుంది. పావని లోపలి గదిలో ఉంది.)

**(లైట్స్ ఆన్)**

**గాయత్రీ దేవి** : నమస్తే ... రండి... కూర్చోండి ...

**సుబ్బలక్ష్మి** : గాయత్రీ దేవి గారూ ! నేను చెప్పిన సంబంధం వారు - వీరే! ఈవిడ గారు వసుందర. అబ్బాయి తల్లి!

**గాయత్రీ దేవి** : నమస్తే ... రండి...

**సుబ్బలక్ష్మి** : ఈవిడ గాయత్రీ దేవి గారు... అమ్మాయి పావని తల్లి !

**వసుందర** : నమస్కారం ! సుబ్బలక్ష్మి గారు ... మీ సంబంధం గురించి పదేపదే చెప్తున్నారు.

**సుబ్బలక్ష్మి** : ఈవిడ భర్త గారు ప్రభుత్వ ఆఫీసులో ఉద్యోగం! బాగా సంపాదించారు.వీళ్ల అబ్బాయి అమెరికాలో ఉంటున్నాడు. డెట్రాయిట్, మిఛిగన్ స్టేట్, ఇది అబ్బాయి ఫొటో ! (గాయత్రీ దేవికి ఇస్తుంది)

**వసుందర** : సుబ్బలక్ష్మి గారు మీ గురించి అన్నీ చెప్పారు.

**గాయత్రీ దేవి** : మీ విషయాలు కూడా నాకు చెప్పారు.

**సుబ్బలక్ష్మి** : నాకు మీరు ఇద్దరూ కావలసిన వారే... అందుకే నా ఇంటరెస్ట్ !

**వసుందర** : వదిన గారూ! ఇది మీ సొంత ఇల్లా ?

**గాయత్రీ దేవి** : అవును. ఈ మధ్యనే ఈ ఇల్లు కట్టించాం ! సెంటర్‌లో అరడజను షాప్‌లు కట్టించాము.

**సుబ్బలక్ష్మి** : వీరికీ షాపుల మీదా బాగా అద్దెలు వస్తున్నాయి. ఆయన గారు రియల్ ఎస్టేట్ చేస్తారు. చాలా చోట్ల స్థలాలు తీసుకొని, అమ్ముతుంటారు. బాగా సంపాధించారు.

గాయత్రీ దేవి :మా అమ్మాయి పావనికి ఇంకా పరీక్షలు అవలేదు.అదే ఆలోచిస్తున్నాము.

**సుబ్బలక్ష్మి** : నేనే మీ సంబంధం గురించి చెప్పాను. ఆస్తులు ... కట్నాలు... అన్నీ నచ్చాయి.

**వసుందర** : మా అబ్బాయి అక్కడ ఉద్యోగం చేస్తూ ఎమ్.ఎస్. చేస్తున్నాడు. కనీసం డిగ్రీ ఉన్నా అమ్మాయి అయితే బాగుంటుందంటున్నాడు. సుబ్బలక్ష్మిగారు మీ గురించి తెగచెబితే, చూట్టానికి వచ్చాను.

**సుబ్బలక్ష్మి** : అబ్బాయికి , మీ అమ్మాయి పావని ఫొటో పంపుతాము. అబ్బాయి , ఇక అమ్మాయిని చూడటం ఉండదు. వసుందర గార్కి నచ్చితే చాలు. అమ్మాయిని రమ్మనండి.

**గాయత్రీ దేవి** : అమ్మా .. పావనీ... ఒక్క సారి ఇలా రావమ్మా !

**పావని** : (లోపల నుంచి వయ్యారంగా , సిగ్గుతో, నడిచి వచ్చి, తల్లి ప్రక్కన కూర్చుంటుంది.)

**వసుందర** : ఏమి చదువుతున్నావమ్మా ?

**పావని** : డిగ్రీ ఫైనల్...

**సుబ్బలక్ష్మి** : మంచి కుటుంబం... మంచి సంపాదన ... ఉన్నాయ్. మీ ఇద్దరికీ సరి పోతుందనే నా అభిప్రాయం!

**వసుందర** : మా అబ్బాయి ఎక్కువ శెలవులు పెట్టి రాలేడు. వచ్చిన రెండు- మూడు రోజుల్లో పెళ్ళి .... తర్వాత, మూడు- నాలుగు రోజుల్లో అమెరికా తీసుకొని పోతాడు...

**పావని** : అమ్మా ... నా పరీక్షలు అవకుండా ఎలాగే...

**గాయత్రీ దేవి** : మా పావని ఫైనల్ ఎగ్జామ్స్ అవ్వాలని... పరీక్షలు ఐతే గాని ...

**సుబ్బలక్ష్మి** : మంచి సంబంధం ... “ ఆలస్యం అమృతం విషం ” అన్నారు పెద్దలు. అయినా వసుందర గారు ఏమంటారో ... మీకు అమ్మాయి నచ్చి నట్లేనా?

**వసుందర** : సంతోషం ! నాకు నచ్చింది... ఫొటో ఇస్తే అబ్బాయికి పంపిస్తాను. మా ఇంట్లో ఎవరూ నా మాట కాదనరు.

**పావని** : అమ్మా... పరీక్షలే...

**గాయత్రీ దేవి** : వదిన గారూ! మీమాటకి అడ్డు వచ్చాను. క్షమించాలి... అమ్మాయి పరీక్షలు రాయాలంటోంది...పోనీ ... అయ్యింతర్వాత...

**సుబ్బలక్ష్మి** : అంత టైం లేదు. అబ్బాయి రెండు వారాల్లో అమెరికా నుంచి వచ్చేస్తాడు. వెంటనే పెళ్ళి... అమెరికా సంబంధం బాగా ఆలోచించుకోండి మరి.

**గాయత్రీ దేవి** : మీ అబ్బాయి కుడా డిగ్రీ అయిన పిల్ల అంటున్నాడు కదా? పోనీ పరీక్షలు అయ్యేవరకూ ఆగితే ..

**సుబ్బలక్ష్మి** : అబ్బే లాభం లేదు.

**వసుందర** : ముందు పెళ్ళి అయ్యిం తర్వాత ...పోనీ అమ్మాయి పరీక్షలు రాసిం తర్వాత అమెరికా వెళ్తుంది. మా అబ్బాయిని కూడా కనుక్కొంటాను.

**సుబ్బలక్ష్మి** : బాగుంది.అబ్బాయి కూడా తీసుకెళ్ళే బదులు పరీక్షలు అయ్యిం తర్వాత విడిగా వెళ్తుంది... సరే ...

**పావని** : అమ్మా... పరీక్షలు అవ్వాలే ... అప్పుడే నా పెళ్ళి. అంతవరకూ వద్దే.

**సుబ్బలక్ష్మి** : బాగా ఆలోచించు కోండి.... 'విత్ హెల్డ్' చేయకండి. రెండు రోజుల్లో చెప్పండి.

**గాయత్రీ దేవి** : కూర్చోండి. 'టిఫిన్లు' ... 'టీ'లు ... తెస్తాను. (వెళ్తుంది)

**(లైట్స్ ఆఫ్)**

---

( అది ఒక లైబ్రరీ. ప్రవీణ, భారతి పుస్తకాలు చదువుతున్నారు. పావని కాస్త దూరంగా కుర్చీలో కూర్చొని ఉంది. పుస్తకాలు తెరిచి ఉన్నాయ్. నిద్రపోతోంది.) **(లైట్స్ ఆన్)**

**ప్రవీణ** : భారతీ.... పావని లైబ్రరీ కి వచ్చినా, నిద్ర పోవడం మానలేదు.

**భారతి** : అవును ప్రవీణా... పావని కలలు కంటూనే ఉంటుంది.

**ప్రవీణ** : పావనికి... రాత్రీ లేదు... పగలూ లేదు. హాస్టలైనా, లైబ్రరీ అయినా నిద్ర మామూలే!

**భారతి** : ఓ సారి క్లాసులో కూడా కునుకు తీసింది. తెలుగు టీచర్ కంట్లో పడింది. నాలుగు అక్షింతలు వేశారు.

**ప్రవీణ** : హాస్టల్ లో బోజనం బాగా లాగించేయడం... నిద్ర... కలలు...

**భారతి** : చదువు నాస్తి ... గోవిందా ... గోవిందా... పావనీ... పావనీ... లే ...

**పావని** : ఒక్క అయిదు నిమిషాలు ఆగవే... బద్ధకంగా ఉంది.

**ప్రవీణ** : హాస్టల్ లో నిద్ర పోతావని ... లైబ్రరీకి మాతో తీసుకొచ్చాం.

**భారతి** : గట్టిగా మాట్లాడకే లైబ్రేరియన్ గొడవ చేస్తుంది. సైలెన్స్... ప్లీజ్... ష్ ! ...

**పావని** : మీరే గట్టిగా మాట్లాడుతున్నారు. DON'T SPEAK !!

**భారతి** : DON'T SLEEP అని లైబ్రరీలో లో రాయలేదులే ... నిద్రపోయినా పర్వాలేదు.

**ప్రవీణ** : రా.. మనం చదువుకుందాం... దానికి ఎన్ని చెప్పినా... అంతే...

(అందరూ చదువుతారు.) (లైట్స్ ఆఫ్)

---

(రెండవ కల. లో డిగ్రీలు విధ్యార్థులకు ప్రదానం చేస్తున్నారు. గవర్నర్/ వైస్ ఛాన్సలర్ ద్వారా ప్రదానం చేస్తున్నారు. పావనితో పాటుగా భారతి , ప్రవీణ కూడా సభలో ఉంటారు.)

**(లైట్స్ ఆన్)**

(తెరలోంచి ' మైక్ 'లో ఎనౌన్స్‌మెంట్ చేస్తారు. పావనీ... పావనీ... పావనీ..." పావనికి మన యూనివర్సిటీ ఫస్ట్ రేంక్ వచ్చింది ." చప్పట్లు . " పావనికి యూనివర్సిటీ ఫస్ట్ రేంక్ వచ్చింది. మన గవర్నర్‌గారు, యూనివర్సిటి ఛాన్సలర్ గారి ద్వారా ' గోల్డ్‌మెడల్ ' ; ' సర్టిఫికెట్ ' ప్రదానం చేస్తారు. పావని ..." చప్పట్లు . పావని అందుకోవడానికి వెళ్ళింది.)

**గవర్నర్** : పావని ! WE ARE PROVED OF YOU ... మన యూనివర్సిటీకి ఫస్ట్ రాంక్ ... KEEP IT UP ... మీ అదృష్టం... మీ కష్టం ఫలించింది... BEST OF LUCK. (GOLD MEDAL & CERTIFICATE అందజేస్తారు.)

**పావని** : THANK YOU, MADAM (SHAKE HAND ఇస్తుంది.) (చప్పట్లు) (పావని తిరిగి వెళ్తుంటుంది.) **(లైట్స్ ఆఫ్)**

---

(హాస్టల్ దృశ్యం. హాస్టల్ గదిలో భారతి ఇస్త్రీ బట్టలు మడతలు పెట్టుకొంటోంది. పావని కుర్చీలో కూర్చొని కునికికిపాట్లు పడుతుంటుంది.) **(లైట్స్ ఆన్)**

**ప్రవీణ** : (బైట నుంచి న్యూస్ పేపర్ తెస్తూ... లోనికి ప్రవేశం...) భారతీ! మన రిజల్స్ వచ్చాయి.

**భారతి** : ఓ... ఏది పేపర్? ఇలా ఇయ్యి. నీ రిజల్స్?

**ప్రవీణ** : నాది SECOND CLASS ... FIRST CLASS మిస్ అయ్యిందే.అదే నా బాధ !

**భారతి** : (పేపర్ ఇస్తుంటుంది.)

**ప్రవీణ** : నీ నెంబర్ ?

**భారతి** : 2551429 నా నెంబరు.

**ప్రవీణ** : ఇదిగో.. ఇక్కడ...

**భారతి** : అవునవును...ఇదే.. FIRST CLASS ... ఓ ...

**ప్రవీణ** : VERY GOOD ... CONGRATULATIONS !

**భారతి** : THANK YOU...నీకూ FIRST CLASS రావాలే ...మిస్ అయ్యింది...సారీ... రా!



**ప్రవీణ** : పావని... నిద్ర... కలలు..పావనీ...మన రిజల్స్‌వచ్చాయి.

**పావని** : (ఉలిక్కి పడి లేచింది.) ఆ.. నిజంగా ...

**భారతి** : ఏది నీ నంబరు?

**పావని** : నేనే చూస్తాను.

**ప్రవీణ** : త్వరగా చూడు...

**పావని** : అరె... ఫస్ట్ లో లేదే ... (ఆతృతపెరిగింది.)

**భారతి** : సెకండ్ లో చూడు... (ఆతృతగా)

**పావని** : అరె సెకండ్ లో కూడా లేదే... ఓహ్... (ఆతృత పెరిగిందు.)

**ప్రవీణ** : భారతికి ఫస్ట్ క్లాస్, నాది సెకండ్ క్లాస్. నీది థర్డ్ క్లాస్ అయ్యింటుంది చూడు.

**పావని** : ఇక్కడా లేదే.. అయ్యో... ఎలాగే...

**భారతి** : సరిగ్గా ... చూడు...

**పావని** : చూశానే.. ఇందులోనూ లేదు. ఎందులోనూ లేదు.. ఎలాగే?

**ప్రవీణ** : చచ్చాం ... పో...

**పావని** : మా పేరెంట్స్‌కి ఏం చెప్పాలే ? వాళ్లకి నా మొహం ఎలా చూపించనే ?

**భారతి** : బాధ పడకు...

**పావని** : నన్ను చదివించడం కష్టం అన్నారు. ఆర్థికంగా బాగా లేని కుటుంబం మాది. నేను పట్టు బడితేనే చదివిస్తున్నారు... అయ్యో... ఇప్పుడెలాగే ?

**ప్రవీణ** : అందుకే నీకు మొట్టమొదటనుంచీ చెప్తున్నాం.అయినా నిద్రపోతూ కలలు కంటున్నావ్.

**పావని** : డిగ్రీ లేక పోతే ఉద్యోగం రాదు. నాకు నేనుగా ఇక సంపాదించలేను. డిగ్రీ లేక పోతే పెళ్ళి కూడా ఆగి పోతుంది. నా జీవితమే మారి పోతుంది.. అయ్యో.. ఎలాగే...

**భారతి** : సరిగ్గా మళ్లీ నంబరు చూడు.

**పావని** : నా నెంబరు- 2516758

**ప్రవీణ** : (పేపర్ చూస్తుంది.)

**పావని** : ఇంక లాభంలేదే.... మీరు ఇద్దరూ అదృష్టవంతులు. బాగా చదివారు పాస్ అయ్యారు.నేను సరిగ్గా చదవలేదు. పరీక్షలు సరిగ్గా రాయలేదు.

**ప్రవీణ** : ఇదిగో నీ నెంబరు- 2516758

**పావని** : నిజమా ? ... ఏది ? ...

**భారతి** : ఏ క్లాస్ లో ఉంది ?

**ప్రవీణ** : క్లాస్ కాదు. చివరిలో WITH HELD లో పెట్టారు.

**భారతి** : అదృష్టం ఉంటే - పాస్ అవనూ వచ్చును.

**ప్రవీణ** : ఒకటి ... రెండు పోయినా సెప్టెంబర్‌లో రాసి, పాస్ కావచ్చును.

**భారతి** : సరె.. ఇంక బాధ పడకు...

**పావని** : కలలో పెళ్ళి WITH HELD అయ్యింది. అందుకే కలలు ఒక్కోసారి నిజం అవుతాయంటారు... అయ్యో ...

**(లైట్స్ ఆఫ్)** **(తెర లాగబడింది.)** ---- శుభం ---

---

## ప్రదర్శన వివరములు



ఇతివృత్తంపై చర్చ : ది. 18-10-2004

రచన : ది. 19-10-2004

ప్రదర్శన : ది. 31-10-2004

ప్రదర్శకులు : ఎ.ఎస్.రాజా, జూనియర్ మహిళా కళాశాల, యం.వి.పి., విశాఖపట్టణం, (విద్యార్థినిలు)

---

## పాత్రలు : పాత్రదారులు

గర్ల్స్ హాస్టల్ ఒక రూం మేట్స్

1) పావని - కలలు కనే విధ్యార్థి - ఆర్. కనక లక్ష్మి

2) ప్రవీణ - పావని రూం మేట్ - పైడికొండ

3) భారతి - పావని రూం మేట్ - మానస

మొదటి కలలో - డిగ్రీ ప్రధానోత్సవ సభలో -

4) విజయ - గవర్నర్ , ఛాన్సలర్ - యన్. హిమ బిందు

రెండవ కలలో - పెళ్లి చూపులు

5) గాయత్రీ దేవి - పావని తల్లి - కె. దుర్గా లక్ష్మి

6) వసుందర - పావనికి అత్తవరస - యం. శ్రీ హర్ష

7) సుబ్బలక్ష్మి - స్నేహితురాలు - యం. విమల

పర్యవేక్షణ :

ప్రిన్సిపాల్ - శ్రీమతి అనసూయ రాజు

రచన & దర్శకత్వం :

శ్రీ కొత్తపల్లి బంగార రాజు

---

గమనిక : 2 లేక 4 లేక 5 కుర్చీలు ఆయా సన్నివేశాలకు తగినట్లు వాడుకొంటూ తక్కినవి మైమ్ చేశారు. సెట్స్ ప్రత్యేకముగా వేయ లేదు. జనరల్ లైటింంగ్ వాడుతూ - లైట్స్ ని, ఆన్ & ఆఫ్ గా వాడుకున్నారు. ఇది అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శితమైంది.

---